# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




డబుల్ రోడ్డుకు నిధులు మంజూరు..కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు

2


విజయవాడ | సంపుటి:13 | సంచిక:255 | బుధవారం | ఫిబ్రవరి 19, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




# పత్రికా భాషంటే ఇదేనా...?

-తప్పును ఎత్తిచూపాల్సిందే..
-అది సహేతుకంగా ఉండాలే కానీ...
-లోపాలను బహిర్గతం చేయాల్సిందే దాని మార్గమేమిటీ...
-విలువలు విశ్వసనీయత అంటే ఏమిటీ ..
-ఇందుకేగా పత్రికా వ్యవస్థ పతనావస్థకు చేరుకునేది
-జర్నలిజం అంటే ఎమిటీ...ఎలా చూడాలి..
-ఇది ప్రజాసామ్య విఘాతం కాదా...
-ఛీ ఛీ ఇదేమి జర్నలిజం ...ఇదేమి యర్నలిజం...
-నాలుగో స్తంభం ఇందుకేగా నవ్వుల పాలవుతుంది...
-ప్రజాస్వామ్యమా నీజాడెక్కడే..
-అవినీతి అంటే ఎంత వరకు...
-మన రాత చూస్తే అసహ్యం వేస్తుంటే...
-మహిళా లోకం తలదించుకొంటోంది..
-పత్రికా ముసుగులో ఇన్ని పాడు పనులా..

(రామమోహన్ రెడ్డి సంపాదకులు)

"సృష్టికర్త ఒక బ్రహ్మ అతనిని సృష్టించినదొక అమ్మ" అంతటి మహోన్నతమైన స్థానంలో ఉన్న మహిళా మూర్తికి నేడు అకారణంగా సమాజంలో ఏ హోదాలో ఉన్న అవమానకర పరిస్థితులు ఎదురవుతుంటే ఈ సమాజాన్ని ఏమని పశ్నించాలి మితిమీరిన స్వార్థం కుంచిత ఆలోచనలతో అధికార వ్యవస్థను ను కూడా తమ చెప్పు చేతుల్లో పెట్టికోవాలని చూస్తుంటే ప్రజాస్వామ్యం అపహాస్యం కాదా అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది.కొండను తవ్వి ఏలుకను పడదామని అనుకోవడం ఎంత అజ్ఞానమో పత్రికల ముసుగులో కూడా ప్రజాస్వామ్యాన్ని తమ గుప్పిట్లో ఉంచుకోవాలనుకోవడం అంతే తప్పావుతుంది. పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని చెప్పా రు పత్రికా సైన్యాధ్యక్షుడు నార్ల వెంకటేశ్వరరావు.

మిగతా 2లో

## ప్రభుత్వాలు మారినా విజయవాడను వదలని గంజాయి మత్తు



### రోజు రోజుకు పెరిగిపోతున్న గంజాయి వాడకం

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

స్థానిక సెంట్రల్ నియోజకవర్గం పరిధి లోని మెట్రో సూపర్ మార్కెట్ ప్రక్కన "మై హోం అపార్ట్మెంట్ వద్ద రోజు ఆటోలు నిలుపుకొని మద్యం సేవిస్తూ, గంజాయి తీసుకొని స్థానికంగా చుట్టు ప్రక్కల ఉన్న వారిని బెదిరిస్తునట్లు విశ్వచనీయ సమాచారం.

ఆ ప్రాంతం లో నివసిస్తున్న ప్రజలు అనేక మార్లు సంబందిత అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేదు.గత ప్రభుత్వం పట్టించుకోలేదు,కొత్త ప్రభుత్వం కూడా ఇప్పటి వరకు వారి మీద చర్యలు తీసుకోలేదు...ఈ అపార్ట్మెంట్ పరిధిలో కాకుండా విజయవాడ లోని మరికొన్ని ప్రాంతలలో కూడా అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయి అని సమాచారం.

ఇప్పటికైనా పోలీసులు సంబందిత అధికారులు చర్యలు చేపట్టి గంజాయి మూటలు ,బ్లేడు బ్యాచ్లు చేస్తున్న ఆగడాలను అరికట్టాలని కూటమి ప్రభుత్వంని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## విద్యా వ్యవస్థలో భారీ మార్పులు చేస్తాం :మంత్రి నారా లోకేష్

2

-తిరుపతి జిల్లాలోని 14 స్కూళ్లలో మార్పులు తీసుకురావాలని నిర్ణయం
-క్రమంగా ఇతర ప్రాంతాలకు విస్తరణ
-ఏపీ విద్యారంగాన్ని దేశంలో నెంబర్ వన్ చేయడమే లక్ష్యమన్న నారా లోకేశ్



## తప్పుడు కేసు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారు

-కక్ష సాధింపు చర్యకు అద్దం పట్టేలా వంశీ అరెస్టన్న జగన్
-గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి వ్యవహారంపై సత్యవర్ధన్ ఫిర్యాదు
-వంశీ తప్పులేదని న్యాయమూర్తి ముందు సత్యవర్ధన్ వాంగ్మూలం ఇచ్చాడన్న జగన్

2

## త్వరలో అందుబాటులోకి క్యాన్సర్ టీకా: కేంద్రమంత్రి జాదవ్

2

త్వరలో అందుబాటులోకి క్యాన్సర్ టీకా: కేంద్రమంత్రి జాదవ్

## ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లపై తెలుగుదేశం పార్టీకి అంత పట్టింపు వచ్చింది....?

ఈ జిల్లాల్లో కూడా ఎమ్మెల్యేలు మంత్రులు
చోటామోటా నాయకులు తమభాద్యలకు స్వస్తి చెప్పడం
ఇదే పని మీద ప్రచారం చేయడం పై అంతర్యం ఏమిటో......?

ప్రజాభూమి ఉభయ గోదావరి జిల్లా ఇంచార్జ్

ఉభయగోదావరి జిల్లాలలో ఉన్న విజ్ఞానవంతులైన పట్టభద్రుల మద్దతుతో ఎన్డీఏ కూటమి అభ్యర్థి బేరాబత్తుల రాజశేఖర్ విజయం కోసం తెలుగుదేశం పార్టీ ఎందుకు అంత విశేషంగా కృషి చేస్తుంది అన్న ప్రశ్నలు విజ్ఞులను ఆలోచింపచేస్తున్నాయి.

పట్టభద్రులైన ఉపాధ్యాయులను బ్యాంకుల ఉద్యోగులను వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో కళాశాలలో పాటు ప్రైవేటు ఉద్యోగాలు


మిగతా 2లో

## ఘనంగా పెళ్లి రోజు వేడుకలు

ప్రజా భూమి ప్రతి నిధి, జి.కొండూరు

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం జి.కొండూరు గ్రామానికి చెందిన భట్టిప్రోలు నాగేశ్వరరావు రాధ,కుమారుడు అనిల్ కుమార్ సాయి కోడలు నాగ అంబిక మొదటి సంవత్సరం పెళ్లి రోజు వేడుకలు సోమవారం ఘనంగా చేసుకున్నారు.

ఈ సందర్భంగానే అనిల్ కుమార్ సాయి-నాగ అంబిక ఇరువురు





కలిసి కేకును కట్ చేసి ఒకరికొకరు మొదటి సంవత్సరం పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుకొని,చిన్నారులకు చాక్లెట్లు,కేకును పంపిణీ చేశారు.

# డబుల్ రోడ్డుకు నిధులు మంజూరు..కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు

**-కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు**

**-పలాస నియోజకవర్గంలోని నౌపడా - పూండి - వెంకటాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు**

ప్రజాభూమి పలాస:

పలాస నియోజకవర్గంలోని నౌపడా నుంచి వెంకటాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష మరియు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం రూ. 47.50 కోట్లు నిధుల మంజూరు ఆదేశాలు జారీ చేశారు. నిధులు మంజూరుకు కృషిచేసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సోమవారం కలిసి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు మరియు వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ నిధుల మంజూరుతో నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కళ నెరవేరిందని ఆయన అన్నారు.డబుల్ రోడ్డు కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినందుకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారికి ఎంఎల్ఏ గౌతు శిరీష కి నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోవిందు పాపారావు, అమలపాడు మాజీ సర్పంచ్ దున్న షణ్ముఖరావు, టీడీపీ సీనియర్ నాయకులు చింత నారాయణ తదితరులు ఉన్నారు.

# తప్పుడు కేసు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. తప్పుడు కేసులు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్టు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు విజయవాడ సబ్ జైల్లో వల్లభనేని వంశీతో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వంశీని అరెస్టు చేసిన తీరు రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు నిదర్శనమని చెప్పారు. నాడు గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై దాడి జరగగా... అందులో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారని జగన్ గుర్తుచేశారు.అదే సత్యవర్ధన్ న్యాయమూర్తి వద్ద వాంగ్మూలం ఇస్తూ.. వంశీ ఎలాంటి తప్పు చేయలేదని చెప్పారన్నారు. అయినప్పటికీ వంశీపై ప్రభుత్వం తప్పుడు కేసు పెట్టిందని ఆరోపించారు. టీడీపీ నేత పట్టాభితో నాటి గన్నవరం ఎమ్మెల్యే వంశీని అత్యంత దారుణంగా తిట్టించారని జగన్ ఆరోపించారు. అసభ్య పదజాలంతో తిడుతూ పట్టాభి రెచ్చగొట్టారని చెప్పారు. గన్నవరం వెళ్లి సవాళ్లు విసిరారని గుర్తుచేశారు. ఈ క్రమంలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని, టీడీపీ ఆఫీసుపై దాడికి కారణం పట్టాభి రెచ్చగొట్టడమేనని వివరించారు. పోలీసులు లాఠీచార్జి చేసి అందరినీ చెదరగొట్టారని వివరించారు. ఆ సమయంలో వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పటికీ పోలీసులు పక్షపాతం చూపించలేదని, రెండు వర్గాలపై కేసులు నమోదు చేశారని జగన్ తెలిపారు

రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతలు:

ఈ రోజు వంశీని అరెస్ట్ చేసిన తీరు, ఆయన మీద పెట్టిన తప్పుడు కేసు నిజంగా రాష్ట్రంలో దిగజారిపోయిన శాంతిభద్రతలకు అద్దం పడుతోంది. వంశీని అరెస్ట్ చేసిన తీరు ఒకసారి గమనించినట్లయితే అతి దారుణమైన లా అండ్ ఆర్డర్ బ్రేక్ డౌన్ కనిపిస్తోంది. ఈ కేసులో గన్నవరం టీడీపీ కార్యాలయంలో దాడి జరిగిందని చెప్పి ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ అనే వ్యక్తి గన్నవరం టీడీపీ ఆఫీస్ లో పనిచేస్తున్న ఈ వ్యక్తి సాక్షాత్తు తానే జడ్జ్ గారి సమక్షంలో, జడ్జ్ గారు ఇచ్చిన సమన్లతో, పోలీసుల నుంచి సమన్లు అందుకుని, న్యాయస్థానం ముందుకు వచ్చి జడ్జ్ గారి ముందు హాజరై వాగ్మూలం ఇచ్చారు. ఆ వాగ్మూలంలో ఆయన వంశీ ఎలాంటి తప్పు చేయలేదని చెప్పినప్పటికీ కూడా వంశీపై తప్పుడు కేసును బనాయించారు.2023, ఫిబ్రవరి 19న మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో పట్టాభి అనే వ్యక్తితో వంశీపై భరించలేని విధంగా చంద్రబాబు బూతులు తట్టించారు. మర్నాడు ఫిబ్రవరి 20న చంద్రబాబు నేరుగా గన్నవరంకు పట్టాభిని పంపారు. అక్కడ పట్టాభి మళ్ళీ ప్రెస్ మీట్ పెట్టి వల్లభనేని వంశీని తిట్టారు. అ తర్వాత అక్కణ్నుంచి ఒక ప్రదర్శనగా వెళ్లి వైయస్ఆర్‌సీపీ కార్యాలయం చేరుకుని అక్కడ, శీనయ్య అనే దళిత సర్పంచ్‌పై దాడి చేశారు. దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన గన్నవరం సీఐ కనకారావుపైనా టీడీపీ మూకలు దాడి చేశాయి. పట్టాభి, ఆయన అనుయాయులు సీఐ కనకారావు తల పగలగొట్టారు.

ఆ ఘటన తర్వాత పోలీసులు ఇరువర్గాలపై కేసు నమోదు చేశారు. అయితే అప్పుడు మేమే అధికారంలో ఉన్నా ఏకపక్షంగా వ్యవహరించలేదు. పోలీసులు సుమోటోగా తెలుగుదేశం వారితో పాటు వైయస్ఆర్ సీపీ వారిపైనా కూడా కేసులు పెట్టారు. అందులో ఎక్కడా వల్లభనేని వంశీ పేరు లేదు. కారణం వంశీ ఘటనా స్థలంలో లేరు. ఇది జరిగిన రెండు రోజుల తరువాత గన్నవరం టీడీపీ ఆఫీస్‌లో డీటీపీ ఆపరేటర్‌గా పని చేస్తున్న సత్యవర్ధన్ అనే దళిత యువకుడిని మంగళగిరిలోని టీడీపీ ఆఫీస్ కు చంద్రబాబు మనుషులు పిలిపించారు. అక్కడ సత్యవర్ధన్ తో తెల్లకాగితంపై సంతకం తీసుకుని మరో ఫిర్యాదు ఇప్పించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. ఆ కేసులోనూ ఎక్కడా వంశీ పేరు లేదు. కారణం వంశీ ఆ ఘటనా స్థలంలో లేరు కాబట్టి. 2023 ఫిబ్రవరి 23న పోలీసులు సత్యవర్ధన్ నుంచి 161 స్టేట్ మెంట్ రికార్డు చేశారు. ఈ స్టేట్‌మెంట్ లో కూడా ఎక్కడా వంశీ పేరు లేదు. ఘటన జరిగినప్పుడు తాను అక్కడ నుంచి వెళ్ళిపోయాను అని కూడా చెప్పారు. గత ఏడాది టీడీపీ ప్రభుత్వం ఏర్పడగానే వంశీని టార్గెట్ చేయడం మొదలుపెట్టారు. 2024 జూలై 10న ఆ కేసు రీఓపెన్ చేశారు. వంశీపై చంద్రబాబు పెట్టుకున్న ఆక్రోశం, కోపం ఏ స్థాయిలో ఉందంటే, ఎలాగైనా సరే వంశీని ఈ కేసులో ఇరికించాలని, వంశీ ఘటనా స్థలంలో లేకపోయినా కూడా, ఆయన్ను ఈ కేసులో 71వ నిందితుడిగా చేర్చారు.

అవన్నీ బెయిలబుల్ సెక్షన్లు కావడంతో, ముందస్తు బెయిల్ కోసం అప్పటికే వంశీ హైకోర్ట్‌ను ఆశ్రయించాడు. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనూ బెయిల్ రాకూడదని చంద్రబాబు కుట్రను ఇంకా ముందుకు తీసుకువెళ్లారు. గన్నవరం టీడీపీ ఆఫీస్ తగలబెట్టే ప్రయత్నం చేశారంటూ మరో తప్పుడు కేసు నమోదు చేశారు. వాస్తవానికి టీడీపీ ఆఫీస్‌ను ఎవరూ తగలబెట్టలేదు. కనీసం ఆ ప్రయత్నం కూడా జరగలేదు. అయినా తప్పుడు కేసు పెట్టారు. ఆ ఆఫీస్ చంద్రబాబుకు సంబంధించిన కడియాల సీతారామయ్య అనే వ్యక్తికి చెందినది. ఆయన ఎస్సీ. అలా వంశీపై ఎస్సీ, ఎస్టీ కేసు బనాయించి, బెయిల్ కూడా రాకూడదని చేసిన కుట్ర ఇది. మొత్తం 94 మందిపై కేసు పెడితే, నెలలు తరబడి వైయస్ఆర్ సీపీ వారిని వేధించాలని ఇంకా 44 మందికి బెయిల్ రాకుండా చంద్రబాబు అడ్డుకుంటున్నారు.ఈ కేసులో ఫిర్యాదు దారుగా ఉన్న సత్యవర్ధన్ మేజిస్ట్రేట్ ముందు హాజరై వాగ్మూలం ఇస్తే, మిగతా వారికి కూడా బెయిల్ వస్తుందనే ఉద్దేశంతో చంద్రబాబు, పోలీసులు కలిసి కుట్రపన్నారు.పలు సమన్ల తర్వాత 2025 ఫిబ్రవరి 10న జడ్జిగారి ముందు హాజరైన సత్యవర్ధన్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. దీంతో చంద్రబాబుగారు, లోకేష్‌కు మనశ్శాంతి లేకుండా పోయింది. మళ్లీ వీరు పోలీసులకు కలిసి కుట్రపన్నారు అని జగన్ అన్నారు.

# పత్రికా భాషంటే ఇదేనా...?

మొదటిపేజీ తరువాయి

తెలుగులో ఆలోచించి, తెలుగు నుడికారంలో తెలుగుదనం ఉట్టిపడేటట్టు రాయగలిగినప్పుడే తెలుగు వారిలో మనం కదలిక పుట్టించగలం' అని ఆయన తోటి జర్నలిస్టులకు ఉద్బోధించారు.సంపాదకుడు అనే మాటను నార్ల ఉపయోగించేవారు కాదు. ఎడిటర్ అనే రాసుకునే వారు, పిలిపించుకునే వారు. ఎడిటర్ అనే ఇంగ్లీషు మాటకు సంపాదకుడు అనే తెలుగు అనువాదాన్ని ఆయన ఆమోదించలేదు. సంపాదకుడు అంటే ఏమిటో, సంపాదకుడి స్థానం ఏమిటో యాజమాన్యాలకూ, సమాజానికీ తెలియజెప్పడానికి ఆయన శత విధాలుగా ప్రయత్నించారు.ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ తోటి రచయితలనూ, భావి సంపాదకులనూ హెచ్చరించిన యోధుడు నార్ల. ముఖ్యంగా జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టేవారు నిజాయతీగా, నిర్భీతిగా ఉండాలని కోరే మేటి పాత్రికేయుడు నార్ల. "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని కుండ బద్దలుగొట్టినట్లు చెప్పడం నార్లవారికే చెల్లింది. "ఏ ఎండకు ఆ గొడుగు పట్ట నేర్చినవాడు ఏమైనా కావచ్చునేమో కానీ, నిజమైన ఎడిటర్ కానేకాడు." అని నిష్కర్షగా చెప్పేవారు నార్ల. అలాంటి మహోన్నతమైన స్థాయి కలిగి ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగోస్తంభం గా ఉన్న నేటి పత్రికా వ్యవస్థ విలువలను దిగజార్చి తమ స్వార్థం కోసం తమకు తాముగా దిగజారి పోతుంటే విలువలు విశ్వసనీయత అన్నవి కాగితాలకే పరిమితం అవుతాయే తప్ప ఆచరణ అన్నది అసాధ్యం కాక తప్పదు. ఈ దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తరువాత రాజకీయ ,అధికార వ్యవస్థలతో విసిగి వేసారిపోయిన ప్రజలు ఒకనాటి ఆంగ్లేయుల పాలనను గుర్తు తెచ్చుకుంటారని దేశానికి స్వాతంత్య్రం రాక మునుపే చక్రవర్తి రాజగోపాలాచారి చెప్పడం జరిగింది.

అయితే ఈ వ్యవస్థలు ఇలా దిగజారి పోవడానికి కుడా కారణాలు లేకపోలేదు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ వ్యవస్థ గాడి తప్పిన ఆ వ్యవస్థ ఒక్క పత్రికా వ్యవస్థకు ఉందని కొంత సరైన మార్గంలో ఉండేది.మీడియా అంటే చంద్రబాబునాయుడు ..చంద్రబాబు నాయుడు అంటే మీడియా అన్న నానుడి ఇప్పటికి ఉంది. ఒక ముఖ్యమంత్రి కి ఎన్నో నిఘా వ్యవస్థలున్నా ఐఏఎస్ ఐపీఎస్ లున్నా ప్రజల సమాచారాన్ని పత్రిక ల ద్వారానే ఎక్కువ శాతం తెలుసుకుని అధికారులపై చర్యలు కానీ పారిస్కారాలు కానీ చేపడతారు.ఒక నాడు ఒక పత్రికలో ఒక చిన్న ఆరోపణ వస్తే మంత్రులను సైతం మార్చే వారు.అన్న ఎన్టీఆర్ పెట్టెన టీడీపీ పార్టీ అధికారం లోకి రావడానికి పత్రికలే ప్రధాన భూమిక పోసిస్తే వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా అధికారంలోకి రావడానికి కూడా మీడియానే కారణమయింది.ఇంతటి గొప్ప విలువలు కలిగిన వ్యవస్థ ఈ రోజు ఎందుకిలా దిగజారి పోతుందంటే ఎడిటర్ అన్న పదానికి అర్థం తెలియని వాడు పత్రికాధి పతి కావడం ఓ ఐడి కార్డు చేతభూని అడ్డగోలు వ్యవహారం చేయడం రాజకీయ పార్టీల నేతల అడుగులకు మడుగులు ఒత్తడం తో పత్రికా వ్యవస్థ పతనానికి చేరి పరువు తక్కువ పనులకు ప్రాధాన్యత ఇస్తూ బజారున పడుతున్నారని చెప్పక తప్పడం లేదు. ఇలాంటి దురదృష్టకర సంఘటన రాష్ట్ర ఆర్థిక రాజధాని గా ఉన్న విశాఖ నగరంలో చోటు చేసుకుంది. ఒక మహిళా అధికారి పై ఒక పత్రిక రాసిన కథనాలు అమోదయోగ్యంగా లేవని పత్రిక మనుగడ కు ప్రమాదం తెచ్చి పెట్టేలా తయారు కాబడ్డాయి. సమాజంలో అధికారులు తప్పులను ఎత్తి చూపి ప్రజలకు సరైన అవకాశాలు కలిగేలా చూడటం పత్రికల బాధ్యత.కానీ అది సహేతుకమైన విధానంలో లోపాలు బహిర్గతం చేయాలే తప్ప వారి ఆత్మస్థైర్యం దెబ్బతీసే విదంగా కానీ సంఘంలో చెల్లుబాటు కానీ భాష ను వినియగించడం కూడా పత్రికా ధర్మం కాదనేది మేధావుల అభిప్రాయం. అదే విదంగా అధికారులు కూడా పత్రికా కథనాలను కండించవచ్చు అది కూడా వాస్తవాలను ప్రజల ముందుంచి.సమన్వయం ముందుకు పొకలిగి నప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు మంచి జరుగుతుంది. న్యాయ స్థానం ఇవన్నీ కూడా చాలా సుదీర్ఘ కాలం తరువాత అక్కడ వెలువడే తీర్పులు చాలా విచిత్రంగా ఉంటాయి కాబట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికలు కూడా తమ స్థాయి మించి ప్రవర్తించకుండా ఉంటే మిగిలిన ఏ వ్యవస్థ అయినా కూడా తిరుగుబాటు చేసే స్థాయికి రావన్నది సీనియర్ జర్నలిస్టుల అభిప్రాయం.

# ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లపై తెలుగుదేశం పార్టీకి అంత పట్టింపు ఎందుకు వచ్చింది....?

మొదటిపేజీ తరువాయి

చేస్తున్న వారు ఖాళీగా ఉన్న పట్టభద్రులను

గ్రామ గ్రామములు తిరిగి మరి విజ్ఞప్తి చేయడంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విశేషంగా కృషి చేస్తున్నారు. అయితే వైసిపి కి చెందిన పార్టీ వ్యక్తులు గాని నాయకులు గాని ఏ ఒక్కరూ ఈ విషయంపై తెంపల్లలో పడటం లేదు. పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు గాని ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరగకపోవడం వలన కానీ ప్రజాప్రతినిధులకు ఏ పనులు లేక గాని లేదా అధినాయకత్వం తమ ప్రచారం చూసి మార్కులు వేస్తుందని గాని వీరి తెంపర్లు చూస్తే ప్రతి ఒక్కరూ విమర్శిస్తున్నారు. గత ఎనిమిది నెలలుగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజలకు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకపోవడంతో ఇప్పటికే తెలుగుదేశం ప్రభుత్వంపై ప్రజలలో అసంతృప్తి సెగలు రాజుకున్నాయి. వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి నెల ఏదో సంక్షేమం పేరుతో ఆనాటి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి నిధులను వేసేవారు.

ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుగా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని ఆలోచించి గుంతలు పూడ్చడం లేదా కొత్త రహదారులను నిర్మించడం అప్పటి నాయకత్వం బిల్లులు చెల్లించగా నిలిచిపోయిన పనులను ప్రారంభించడం వంటి చర్యలు చేపట్టింది అలాగే రాష్ట్రంలో 20 లక్షలు మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఆలోచన చేస్తూ రాజధాని నిర్మాణానికి పునరంకితం అయింది. అంతా బాగానే ఉంది గాని ప్రజలకు అందులోనూ వృద్ధులకు విధవరాలకు వికలాంగులకు ఒంటరి మహిళలకు పెన్షన్లు అయితే పెంచింది గాని మిగతా వాగ్దానాలు ఎక్కడ పోయాయో ఎవరికీ తీయడం లేదని విమర్శిస్తున్నారు. కనీసం నూతన పెన్షన్లను మంజూరు చేయడానికి అవకాశం కల్పించడం కానీ గృహ నిర్మాణాలకు పునరంకితం కావాలనే ఉద్దేశం గానీ పాతబడ్డ రహదారుల నిర్మాణం కోసం కృషి చేయడం గానీ ఏకోసానా కనబడడం లేదు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలపరిచేందుకు ఏమాత్రం సిద్ధంగా లేదు కానీ కరెంట్ బిల్లు ఆవారు పెంచకపోతే ఈ వారు వచ్చి మరింత పెంచి పేదలు నిరుపేదలు మధ్యతరగతి ప్రజలపై మరింత భారం మోపింది. ప్రజాగళం పేరుతో ప్రస్తుత రాష్ట్ర విద్యాశాఖ ఐటీ శాఖ మంత్రి అయినా లోకేష్ రాష్ట్ర యాత్ర చేసినప్పుడు యువతకు వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అప్పట్లో మండల కేంద్రాలలో ఉన్న చోటా నాయకులు ఎవరో తెలియని పరిస్థితుల్లో వారే ప్రజలకు దిక్కై వారు ఆడించింది పాట అన్నట్టు రెవెన్యూ పోలీస్ శాఖ మండల వ్యవస్థ ఇతర అధికార వర్గాలు రెయిం పవాళ్ళు పనిచేశారు. అదే బాటలో ముక్కు ముఖం తెలియని వ్యక్తులు మండల వ్యవస్థను కూడా వారి నుండి నేర్చుకొని మీరు కూడా అంతకంటే రెట్టింపు దవాఖానాలు తెరిచారు.

ఇది ఎలా ఉంటే మరి ఎమ్మెల్యేలుగా నియోజవర్గానికి ప్రజలు ఎన్నుకున్న ప్రస్తుత నాయకులు వైఎస్ఆర్సిపి పార్టీ ఏ విధంగా అయితే నడుచుకొందో అదే బాటలో నియోజకవర్గంలో నడుచుకుంటుంది. వారైతే బాహటంగానే ఆ పనులు పూలుకునగా మీరైతే చాప కింద నీరుగా తమ అనుచరులను లేక తమ బంధువులను లేక తోబుట్టువులను వేరే నియోజకవర్గాలలో నివాసం ఏర్పడటు చేసి ధన దాహంతో బ్యాంకు ఖాతాలను తెరిచి సొమ్మును దోచుకుంటున్నారు. ప్రభుత్వ లేదా ప్రైవేటు సంస్థలైన తాము చెప్పిన పనులను చేయకపోతే హెచ్చరికలు చేయడం వారికి లేదా వారికి నచ్చినట్లు వ్యవహరించడం విడ్డూరంగా మారుతుంది. ప్రస్తుతం ఎమ్మెల్యే వ్యవస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి లేక జిల్లా ఇన్చార్జి మంతులైన ఎమ్మెల్యేలపై నిఘా ఏర్పాటు చేసి అధినాయకత్వానికి సలహాలు సూచనలు చేసి ప్రజల్లో మంచి ప్రభుత్వం అనే ఆలోచనను రావలసిన అవసరం ఎంతైనా ఉందని విజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి అలాగే ఆక్వా కల్చర్ పశుసంవర్ధన కోళ్ల ఫారం లు ప్రజలకు మంచినీటి ఏర్పాటు చేయడం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు నుండి వచ్చే నిధులను గ్రామస్థాయిలో పంచాయతీ స్థాయిలో నగర పంచాయతీ స్థాయిలో మున్సిపాలిటీ స్థాయిలో ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి ఏ విధంగా అధికారులు పనిచేస్తున్నారు అన్న నిఘా ప్రభుత్వ యంత్రాంగంలో కొరవడింది. తెలుగుదేశం ప్రభుత్వం ఏ హామీలను ప్రజలకు ఇచ్చింది ఆ హామీలు ఎంతవరకు నెరవేరుతున్నాయి. అనే విషయాలు ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారు.

అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లకుండా తమ కార్యాలయంలోనే గడుపుతూ స్థానిక నాయకులు ఇచ్చే హూములను నెరవేర్చుకుంటూ అధికార యంత్రాంగం కాలక్షేపం చేస్తుంది. ఉన్నత స్థాయి అధికారులు అయితే కేవలం వచ్చేవమ్మా వెళ్లేమమ్మా అనే పరిస్థితుల్లోనే ఉన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి 8 నెలల కావస్తున్న అధికార యంత్రాంగంలో గాని ప్రజాప్రతిని వ్యవహార శైలిలో గాని ఏ మార్పు రాలేదనే చెప్పొచ్చు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి సారించి ప్రభుత్వమంటే అధికారం కాదు . ప్రభుత్వం అంటే ప్రజలకు సేవకులను అనే భావం తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టవలసిన అవసరం ప్రస్తుత ప్రభుత్వానికి ఎంతైనా ఉందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో అయితే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఎప్పుడు వచ్చేవో ఎప్పుడు వెళ్ళిపోయావు ఎవరికీ తెలిసేది కాదు కానీ ప్రస్తుతం రాజకీయ నాయకులంతా కూడా దీనిపైనే కేంద్రీకృతమై పనిచేయడం విడ్డూరంగా ఉంది. గత ఐదు సంవత్సరాల కాలంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాజకీయాలను అభివృద్ధి సంక్షేమలను అరాచక పాలు చేస్తే ఈ ప్రభుత్వం మేము కూడా తగ్గేదే లేదు అంటున్నారు దీనిపై తెలుగుదేశం ప్రభుత్వం విమర్శ ఆత్మ విమర్శ చేసుకోవాలని తద్వారా ఫలితం గురించి వేచి చూడాలన్నారు..

# త్వరలో అందుబాటులోకి క్యాన్సర్ టీకా: కేంద్రమంత్రి జాదవ్

మహిళల్లో క్యాన్సర్ నివారణ కోసం టీకా

ఐదారు నెలల్లో టీకా అందుబాటులోకి వస్తోందన్న కేంద్రమంత్రి

ఈ టీకా వేసుకోవడానికి 9 నుండి 16 ఏళ్ల లోపు వయస్సు బాలికలు అర్హులని వెల్లడి

టీకాపై పరిశోధనలు పూర్తి కావొచ్చాయని, ట్రయల్స్ కొనసాగుతున్నాయని వివరణ

న్యూఢిల్లీ:మహిళలను ప్రభావితం చేస్తున్న క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు మరో ఐదారు నెలల్లో టీకా అందుబాటులోకి రానుందని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ వెల్లడించారు. అయితే, ఈ టీకా వేసుకోవడానికి 9 నుండి 16 ఏళ్ల లోపు వయస్సు ఉన్న బాలికలు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ టీకాపై పరిశోధనలు పూర్తి కావొచ్చాయని, ట్రయల్స్ కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోందని, ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్రం చర్యలు తీసుకుంటోందన్నారు. ముప్పై ఏళ్లు పైబడిన మహిళలకు ఆసుపత్రుల్లో స్క్రీనింగ్ నిర్వహిస్తారని తెలిపారు. వ్యాధిని గుర్తించేందుకు డే-కేర్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని రద్దు చేసినట్లు తెలిపారు. త్వరలో అందుబాటులోకి రానున్న ఈ టీకా రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్లను నియంత్రిస్తుందని కేంద్రమంత్రి తెలిపారు.

# విద్యా వ్యవస్థలో భారీ మార్పులు చేస్తాం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

విద్యారంగాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యమని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఇప్పటి వరకు అమలు చేస్తోన్న మూస పద్ధతులకు స్వస్తి చెప్పి సృజనాత్మకత పెంపొందించేలా కేజీ టు పీజీ విద్య కరిక్యులమ్ సమూల మార్పులు తెస్తున్నామన్నారు.జాతీయ విద్యావిధానం లక్ష్యసాధనలో భాగంగా రాష్ట్రంలో విద్యానైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు సులోచనాదేవి సింఘానియా స్కూల్ ట్రస్ట్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఏపీ ప్రభుత్వంతో సింఘానియా గ్రూప్ (రేమండ్స్), ఏపీ ప్రభుత్వ ప్రతినిధుల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. తిరుపతి జిల్లాలోని 14 పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు, నాణ్యత, ఉపాధ్యాయ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణతో పాటు జాతీయ విద్యావిధానంతో సమాంతరంగా సాంకేతికత అనుసంధానం వంటి అంశాల్లో విద్యా నైపుణ్యాన్ని తీసుకురావడం ద్వారా పాఠశాలల నిర్వహణలో మార్పులు తేవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, కొత్త కారిక్యులమ్ తో కళాశాల నుంచి బయటకు వచ్చే విద్యార్థికి వెనువెంటనే ఉద్యోగం లభించేలా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు.కుదుర్చుకున్న ట్రస్ట్ ఒప్పందం ప్రకారం ఐదేళ్ల వ్యవధిలో అమలుచేసే ఈ కార్యక్రమం ద్వారా లక్ష మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందనుంది. ఆ తర్వాత అమరావతి, విశాఖపట్నం, కాకినాడకు కూడా ట్రస్ట్ సేవలను విస్తరించనున్నారు. విద్యార్థులను ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యవంతంగా తయారు చేయడమే లక్ష్యమని సింఘానియా గ్రూప్ చైర్మన్ తెలిపారు. విద్యార్థులకు మరింత ప్రభావవంతమైన, ఆకర్షణీయమైన అభ్యసన విధానాల్లో బోధన చేసేందుకు వీలుగా ఉపాధ్యాయుల సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు విజయవాడ, వైజాగ్, అమరావతిలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.

అక్టోబర్,



ప్రజాభూమి



# మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

## -రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎమ్. ఎ.షరీఫ్

ప్రజాభూమి, రాప్తాడు



మైనార్టీల సంక్షేమం, ఆయా వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎం.ఏ. షరీఫ్ తెలిపారు. మంగళవారం అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా రాప్తాడు మండలంలోని చిన్మయ నగర్ లో నూతనంగా మైనార్టీ విద్యార్థుల కోసం నిర్మిస్తున్న ఆంధ్రప్రదేశ్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహ భవన నిర్మాణ స్థలాన్ని ఆయన పరిశీలించారు. సుమారు 6.5 ఎకరాల విస్తీర్ణంతో నిర్మిస్తున్న ఈ భవన మంజూరుకు అవసరమైన చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రామ సుబ్బారెడ్డిని ఆదేశించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంను అన్ని విధాల తీర్చిదిద్దే విధంగా జంగిల్ క్లియరెన్స్ తదితర పనులకు సంబంధించి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జీసస్ నగర్ మూడవ క్రాస్ లో ఉన్న ముస్లిం మైనార్టీ ప్రీ మెట్రిక్ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థినీలకు కల్పిస్తున్న వసతుల గురించి ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియం చేసుకొని మంచి భవిష్యత్తు కొరకు ఉన్నత లక్ష్యాలతో బాగా చదవాలని విద్యార్థులకు సూచించారు. వసతి గృహం పనితీరుపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, డిఈ రమణ రెడ్డి, మైనార్టీ నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, తాజ్, ఫిరోజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల సేవలపై అవగాహన కల్పించాలి

## -చిన్నారుల విద్యాభివృద్ధిపై దృష్టి సారించండి

## -జ్ఞాన జ్యోతి శిక్షణ ప్రారంభంలో కోర్స్ డైరెక్టర్ గంగప్ప

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హిందూపురం మండల విద్యాశాఖ అధికారి, కోర్సు డైరెక్టర్ గంగప్ప పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో హిందూపురం పట్టణ, గ్రామీణ మండలాల అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగన్వాడీలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు ఎన్నో రకాల చర్యలు తీసుకోవడం జరుగుతోందని, వాటిని సద్వినియోగం చేసే బాధ్యత అంగన్వాడి కార్యకర్తలపై ఉంటుందన్నారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పూర్వ ప్రాథమిక విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి చిన్నారులకు విద్యపై ఆసక్తి పెరిగేలా చూడాలన్నారు. ఆటపాటల ద్వారా చిన్నారులకు విద్య నేర్పించి అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో అమలవుతున్న పౌష్టిక భోజనం తదితర అంశాలపై తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఆరు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణా తరగతులను అంగన్వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విద్యా విధానం 2020, ఈసీసీఈ, సమగ్ర అభివృద్ధి అంశాలు, యోగ వాటి గురించి రాజహంస వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 ప్రసన్నలక్ష్మి, సిడిపిఓ శాంతి, ఎంజీఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సామ్రాజ్యం, డి ఆర్ పి లు హరి ప్రసాద్, శ్రీనివాసులు, గోపాల్, జనార్ధన్, అనిత, సరస్వతి, జయమ్మ లతోపాటు పట్టణ, గ్రామీణ మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణదాతలు కండి

## -ఎస్వి ఐటి కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

## -విద్యార్థి దశ నుండే సమాజ సేవకు పాటుపడాలి

## -కళాశాల ఎండి రమాకాంత్ రెడ్డి

ప్రజాభూమి ,రాప్తాడు




విద్యార్థి దశ నుండే సమాజ సేవకు పాటు పడాలని , రక్తదానంతో ప్రాణ దాతలు కావాలని ఎస్ వి ఐ టి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు కళాశాల ఎండి రమాకాంత్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఎస్ వి ఐ టి ఇంజినీరింగ్ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా విద్యార్థులు వచ్చి రక్తదానం చేశారు . రక్తదానం చేసిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు అనంతరం కళాశాల ఎండి రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ప్రమాదాల బారిన పడిన వారికి తక్షణమే రక్తం అందించి ఎంతో మంది ప్రణాళికాపాడవచ్చునని అన్నారు . విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సమాజానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని అన్నారు . మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శేఖర్ గౌడ్, డాక్టర్ జీవన్ ,ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ , వైస్ ప్రిన్సిపల్ విజయ భాస్కర్ ఏవో వెంకట శివారెడ్డి కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# జ్ఞానజ్యోతి 120 రోజుల అంగన్వాడీ టీచర్ల శిక్షణా కార్యక్రమాలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:

కాశి నాయనమండలం నరసాపురం మోడల్ హై స్కూల్ నందు మండల విద్యాశాఖ అధికారిని నిర్మల మరియు మోడల్ హై స్కూల్ ప్రిన్సిపల్ సౌజన్య ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. జిల్లా అడిసినల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నిత్యానంద రాజు మరియు సెక్టారియల్ అధికారులు విజయభాస్కర్, విశ్వనాధరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ చదువు చిన్న పిల్లలకు ఆటపాతాలలో విద్యా బ్యాసం జరగాలని నావజాత శిశువు ఏ విదంగా అభివృద్ధి జరగాలి అని ట్రైనింగ్ యందు సూచనలు సలహాలు పాఠశాల స్థాయి లో తీసుకొని పోయినప్పుడు ఆశించన ఫలితాలు వస్తాయి అని వివరించారు ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖధికారి నిర్మల మరియు కాశీనాయన మండలమోడల్ హై స్కూల్ ప్రిన్సిపల్ సౌజన్య మరియు డిఆర్పిలు రామకృష్ణారెడ్డి, రవి వసంత కుమార్ ,చంద్రశేఖర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.



# కృష్ణాజిల్లా శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షులుగా శ్రీనివాస్ వీణం

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘం వారి ఆదేశానుసారం కృష్ణాజిల్లా నూతన పాలక వర్గ ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర మొదటి ఉపాధ్యక్షులు,ప్రముఖ బీజేపీ నాయకులు మరియు ఎన్టీఆర్ జిల్లా శిష్టకరణం జిల్లా అధ్యక్షులు బలివాడ శివకుమార్ (బి యస్ కె) పట్నాయక్ వారి పర్యవేక్షణలో సభాధ్యక్షులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ శిష్టకరణం సాధికార సమితి కన్వీనర్ అక్కుమహంతి రాజా వారి సారథ్యంలో..... పరిశీలకుల వారి తీర్మానం మేరకు పూర్వపు ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు కీ ..శే గుమ్మా ఉమా శంకర్ పట్నాయక్ వారికి నివాళులు అర్పించి, పూర్వపు ప్రధాన కార్యదర్శి వారి అనుమతితో ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యవర్గాన్ని పూర్తిగా రద్దు చేయబడగా..కృష్ణాజిల్లా నూతన కమిటీ పాలక వర్గానికి అధ్యక్షులుగా శ్రీనివాస్ వీణం పెదన,ప్రధాన కార్యదర్శిగా బందారులంక నాంచారయ్య తుమ్మలపాలెం కోశాధి కారిగా వేణుం స్వామి పొట్లపాలెం సలహాదారులు, గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా మచిలీపట్నంలోనీ ఈశ్వర్ రెసిడెన్సీ వేదికగా 16 తేది న రాత్రి 8 గం..లకు అన్ని ప్రాంతాల కుల బంధువుల హర్షధ్వానాల మధ్య ఆమోదం మేరకు ఎన్నుకోవడం జరిగింది.అనంతరం అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో అజెండాలోని అంశాలును అందలి తీర్మానాలను మినిట్స్ పుస్తకంలో పొందుపరచి అభివృద్ధి అంశాలను స్థానిక వివిధ ప్రాంతాల సమస్యల గురించి చర్చించడం జరిగింది..

ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ బంధువులు వేణుం సుబ్బారావు ,కాగాపు విజయ్ ,శేఖర మహంతి హేమ సుందర్,బుజ్జి పట్నాయక్ ,శివలి ,నరేంద్ర ,సతీష్ హాజరవ్వగా ,కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఉన్న కుల బంధువులు పెడన సంఘ కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు (బీఎస్ఎన్ఎల్ ),ఏలూరి రమేష్ , వీణం వేంకటేశ్వరరావ(బుడ్డి) వీణం వేంకటేశ్వర రావు (ఆర్టీఏ) ,బందారులంక మస్తాన్ రావు , రవి కుమార్, వెంకన్న ,సోమయ్య ,అయ్యప్ప వీణం నాగేశ్వరరావు అయ్యప్ప ,సురేష్ మిత్ర బృందం,పట్టిసపు పవన్ కళ్యాణ్ రౌతుల పైడిరాజు , ఈశ్వర్ , మరియు వివిధ ప్రాంతాల కుల బంధువులు పెద్దలు మిత్రులు అభిమానులు ,ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారని మనవి చేస్తున్నాము.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద పీట

## -హిందూపురం అభివృద్ధిలో పాలుపంచుకోవాలి

## -మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని ధర్మపురం, రహమత్ పురం లలో ఆయన పర్యటించారు. అంతకుముందు తెల్లవారుజామున పలు డివిజన్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను చైర్మన్ పరిశీలించారు. ఆయా ఆయా వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలతో నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు రహదారులు ఏర్పాటు చేయాలని, మురికి కాలువలు, వీధి దీపాలు లేక పడుతున్న ఇబ్బందులను ఆయనతో పేర్కొన్నారు. ఇందుకు చైర్మన్ స్పందిస్తూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ పర్యటించడం జరుగుతోందన్నారు. ప్రజల నుండి నేరుగా సమస్యలను తెలుసుకుని వాటి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించనున్నట్లు తెలిపారు. అన్ని వార్డుల్లోనూ రాజకీయ పార్టీలకు అతీతంగా మౌలిక సదుపాయాల కల్పనకే పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు. హిందూపురం పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో పట్టణ ప్రజలందరూ పాలుపంచుకోవాలని కోరారు. చెత్తాచెదారాన్ని మురికి కాలువల్లో వేయకుండా మున్సిపల్ చెత్త వాహనాలకు అందించాలన్నారు. పట్టణ పరిశుభ్రతకు అధికారాలతో పాటు ప్రజలకు కూడా ఎంతో బాధ్యత ఉంటుందన్నారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులందరూ తప్పనిసరిగా రోజువారి బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

ప్రజా భూమి ,పుట్లూరు.



పుట్లూరు మండలంలోని అరకటివేముల గ్రామ సచివాలయం నుంచి మంగళవారం సాయంత్రం జి.ఎస్.డబ్ల్యు.ఎస్ పై జడ్పీ సీఈవో రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎల్డిఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులందరూ తప్పనిసరిగా రోజువారి బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని ఆదేశించారు. హౌస్ హెూల్డ్ మిస్సింగ్ సిటిజెన్ కు సంబంధించి ప్రతి ఫంక్షనరీ రోజుకు రెండు చొప్పున మొత్తం పెండింగ్ పూర్తి అయ్యేవరకు చేపట్టాలన్నారు. హౌస్ టు హౌస్ జియో కోఆర్డినేట్స్ కు సంబంధించి ప్రతి ఫంక్షనరీ రోజుకు రెండు చొప్పున మొత్తం పెండింగ్ పూర్తి చేయాలన్నారు. వివిధ రకాల సేవలకు సంబంధించిన సర్వీసుల అమౌంట్ ను రెండు రోజులలో ప్రభుత్వానికి జమ చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. నాన్ రెసిడెంట్ ఆఫ్ ఏపీ కి సంబంధించి ప్రతి ఫంక్షనరీ రోజు 25 చొప్పున మొత్తం పెండింగ్ సకాలంలో చేయాలని ఆదేశించారు. చిల్డ్రన్ విత్అవుట్ ఆధార్ కి సంబంధించి మొత్తం పెండింగ్ రెండు రోజులలో పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, తహసీల్దార్ శేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్లాప్.....అట్టర్ ఫ్లాప్.....!!!-ఆటోలను స్వాధీనానికి వచ్చిన టాటా ఫైనాన్స్

## -అడ్డుకున్న క్లాప్ ఆటో డ్రైవర్లు

## -వేతన బకాయిలు చెల్లించాలి డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వాలు మారినా.... పాలకులు మారినా... చెత్త సేకరణ పేరుతో మున్సిపాలిటీలకు భారాలు మాత్రం తప్పడం లేదు. 2014-19 మధ్యకాలంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర పేరుతో కోట్లాది రూపాయలు వెచ్చించి వాహనాలను కొనుగోలు చేశారు. ఆ వాహనాలన్నీ ప్రస్తుతం ఆయా పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మూలన పడ్డాయి. 2019-24 మధ్యకాలంలో అధికారంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగనన్న స్వచ్ఛ సంకల్పం క్లాప్ కార్యక్రమం పేరుతో ఇంటింటి చెత్త సేకరణ కోసం వాహనాలను కొనుగోలు చేశారు. ఈ భారాలన్నీ ఆయా పురపాలక సంఘ ప్రజలపై వేశారు. గత ప్రభుత్వం వాహనాల కొనుగోలుకు టాటా ఫైనాన్స్ ఇతర ఫైనాన్సులో నిధులు తీసుకొని వాహనాలను కొనుగోలు చేశారు. ఫైనాన్స్ తీసుకున్న సంస్థలకు ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో ఆ ఫైనాన్స్ సంస్థలు న్యాయస్థానాన్ని ఆశ్రయించి, న్యాయస్థాన సూచనల మేరకు ఆటోలను సీజ్ చేసి తీసుకెళ్తున్నారు. ఇదిలా ఉండగా ఆటోలు నడిపిన ఆటో డ్రైవర్లకు 9 నెలలుగా నిర్వహణ సంస్థ వేతనాలు ఇవ్వలేదు. దీంతో పురపాలక సంఘాల్లో వాహనాలను సీజ్ చేయడానికి వచ్చిన ఫైనాన్స్ సంస్థ అధికారులను ఆటోలు సీజ్ చేయకుండా ఆటో డ్రైవర్లు అడ్డుకుంటున్నారు. అనంతపురం కార్పొరేషన్ తో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలో హిందూపురం, ధర్మవరం, కదిరి, గుంతకల్లు, పెనుకొండ పురపాలక సంఘాల్లో ఇంటింటి చెత్త సేకరణ చేసి డంపింగ్ యార్డ్ కు తరలించేందుకు అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన రెడ్డి ఎంటర్ప్రైజెస్ ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించింది. ఏజెన్సీ నిర్వాహకులు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు 90 వాహనాలకు పైగా ఆయా పురపాలక సంఘాలలో ఏర్పాటు చేశారు. క్లాప్ ఆటోలను నిర్వహిస్తున్నందుకు ప్రతినెలా ఆయా పురపాలక సంఘాలు నిర్వహణ ఖర్చు ఏజెన్సీకి చెల్లించే విధంగా ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఏజెన్సీకి చెల్లించాల్సిన డబ్బులను ఆయా పురపాలక సంఘాల్లో ఇంటికి 60 రూపాయల చొప్పున గత ప్రభుత్వం వసూలు చేసింది. దీనిపై ఆ సమయంలో పట్టణ ప్రాంతాల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అయినప్పటికీ పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని వార్డులను ఎంపిక చేసి ఆ వార్డుల్లో చెత్త సేకరణ కోసం ఇంటికి రూ. 60 రూపాయల చొప్పున సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు వసూలు చేశారు. అయితే ఏజెన్సీకి చెల్లించాల్సిన డబ్బులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో చెల్లించలేదు. రెడ్డి ఏజెన్సీ తో కుదుర్చుకున్న ఒప్పందం గత సంవత్సరం ఆగస్టు తో ముగిసింది. మళ్లీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలపై భారం ఎందుకని ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించ లేదు. వాహనాలను సీజ్ చేస్తున్న ఫైనాన్స్ సంస్థపురపాలక సంఘాల్లో ఇంటింటి చెత్త సేకరణ కోసం గత ప్రభుత్వం 2021లో రెడ్డి ఏజెన్సీకి అప్పగించింది. 2021లో రెడ్డి ఏజెన్సీ నిర్వాహకులు టాటా ఫైనాన్స్ సంస్థ నుంచి వాహనాలను కొనుగోలు చేశారు. గత తొమ్మిది నెలలుగా వాహనాల కంతులు చెల్లించలేదు. ఒక్కో వాహనానికి రూ.2 లక్షల వరకు కంతులను చెల్లించాల్సి ఉంది. ఫైనాన్స్ సంస్థ నిర్వాహకులు ఏజెన్సీ వారికి నోటీసులు ఇచ్చినప్పటికీ వారు స్పందించలేదు. దీనిపై ముంబై హైకోర్టును ఫైనాన్స్ సంస్థ నిర్వాహకులు ఆశ్రయించారు. పరిశీలన చేసిన న్యాయస్థానం వాహనాలను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించింది. దీంతో ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం హిందూపురం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణంలో ఉన్న చెత్త సేకరణ ఆటోలను స్వాధీనం చేసుకోవడానికి వచ్చారు. అడ్డుకున్న క్లాప్ ఆటో డ్రైవర్లు హిందూపురం పురపాలక సంఘంలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని 2022 ఫిబ్రవరి నెలలో ప్రారంభించారు. మొత్తం 25 వాహనాలను పురపాలక సంఘానికి కేటాయించారు. క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ. 10,118 చెల్లిస్తామని 22 మంది డ్రైవర్లను ఎంపిక చేశారు. వీరికి ఇచ్చే అరకొర వేతనంలో సైతం పిఎఫ్, ఈఎస్ఐ పేరుతో కోత విధించారు. అయితే ఏజెన్సీ నిర్వాహకులు పిఎఫ్, ఈఎస్ఐ నిధులను ఆయా ఖాతాలోకి జమ చేయలేదు. ఇచ్చే వేతనాన్ని సైతం ఆటో డ్రైవర్లకు ప్రతి నెలా చెల్లించలేదు. 9 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో క్లాప్ ఆటో డ్రైవర్లు వాహనాలను పురపాలక సంఘ కార్యాలయ ఆవరణంలో నిలిపి నిరసన కార్యక్రమాలను సైతం చేపట్టారు. అయినప్పటికీ ఏజెన్సీ నిర్వాహకులు వేతనాలు మాత్రం చెల్లించలేదు. తమకు ఇచ్చే వేతనాలను ఇచ్చి ఆదుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను పలుమార్లు కోరినప్పటికీ తమకు సంబంధం లేదని ఆటో డ్రైవర్లకు వివరించారు. వేతనాలు చెల్లించకపోగా కార్యాలయ ఆవరణంలో నిలిపిన వాహనాలను తీసుకెళ్లడానికి ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు రావడంతో ఒక్కసారిగా క్లాప్ ఆటో డ్రైవర్లు అక్కడికి చేరుకుని తమకు ఇచ్చే వేతన బకాయిలను ఇచ్చిన అనంతరమే ఇక్కడి నుంచి వాహనాలను తీసుకెళ్లాలని అడ్డుకున్నారు. దీంతో సంస్థ ప్రతినిధులు అక్కడి నుంచి తిరిగి వెళ్ళిపోయారు.

# పాత్రికేయుడిపై దాడి చేసిన వ్యాపారపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో డిఎస్పి కి వినతి

ప్రజాభూమి, హిందూపురం

ఇనుము పైపును కొనుగోలు చేసేందుకు వెళ్లిన పాత్రికేయుని పట్ల దురుసుగా ప్రవర్తించి ఓ వ్యాపారి అమానుషంగా దాడి చేసిన సంఘటన హిందూపురం రూరల్ మండల పరిధిలో ని మణే సముద్రం వద్ద మంగళవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి ఆర్ టివి పాత్రికేయుడు, హిందూపురం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కుమార్ చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. పైపులు కొనుగోలు చేసేందుకు జీవన్ రెడ్డి దుకాణానికి వెళ్లగా నిర్లక్ష్యంగా వ్యవహరించాడని.... తొందరగా ఇవ్వాలని కోరగా దుర్భాష లాడుతూ..వ్యాపారి జీవనరెడ్డి దాడికి పూనుకున్నాడు అన్నారు. పాత్రికేయుడని వ్యాపారం చేసుకునే వారు ఇలా కస్టమర్లతో అమర్యాద పూర్వకంగా వ్యవహరించడం తగదని చెప్పగా... దుకాణం నుండి బయటకు వచ్చి విచక్షణా రహితంగా దాడి చేశారన్నారు. చిన్నపాటి విషయానికి నడిరోడ్డులో తనపై దాడి చేశారని పాత్రికేయుడు ప్రశాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో స్థానిక డిఎస్పి మహేష్ కు స్థానిక ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి... దాడికి పాల్పడిన వ్యాపారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రమాదవశాత్తు పొగాకు బేరను దగ్ధం

ప్రజా భూమి, కామవరపుకోట



ప్రమాదపు సాతు కామవరపు కోట మండలం రావికింపాడు పంచాయతీ రెడ్డి గూడెం గ్రామంలో మాణికుల శ్రీను సత్యనారాయణ బ్రదర్స్ పొగాకు సాగు పొగాకును పంటను హార్వెస్టింగ్ చేసిన తర్వాత దాంట్లో పొగాకును క్యూరింగ్ చేయడం కోసం రెండు బ్యారేన్లో కర్రలకు కట్టారు.క్యూరింగ్ చేసే సమయంలో బ్యారేన్లలో మంటలు చెలరేగి బ్యారేన్ లోపల ఉన్న పొగాకు పూర్తిగా దగ్ధమైంది.స్థానిక రైతుల సహాయంతో మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ అదుపులోకి రాకపోవడంతో జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. దీంతో హుటాహుటిన అగ్నిమాపక యంత్రం అక్కడికి చేరుకొని మంటలు ఆర్పి వేశారు. కానీ అప్పటికే బ్యారేన్ పూర్తిగా దగ్ధమవడంతో రైతుకు సుమారు 5 లక్షల నష్టం వుంటుందిస్థానికులు తెలిపారు.

## బిజెపిని బలోపేతం చేయడమే ధ్యేయం

### జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్రాతి ప్రసాద్

ప్రజా భూమి, జీలుగుమిల్లి




ఏజెన్సీ ప్రాంతంలోని జీలుగుమిల్లి మండలంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడం కోసం కృషి చేస్తున్నట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ అన్నారు. మండలంలో ముందుకు సాగుతామని, కమిటీల ద్వారా గ్రామాలలో పార్టీని బలేపేతం చేస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్రాల ఆధ్వర్యంలో పార్టీ ముందడుగు చేస్తుందని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రానున్న రోజులలో క్రియాశీలక సభ్యతలతోపాటు, అంతర్గత సమావేశాలు నిర్వహించి పార్టీని పార్టీని ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి వెంకటలక్ష్మి , మండల ఇన్చార్జి బి వెంకటలక్ష్మి,జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ ఆధ్వర్యంలో కమిటీ కార్యక్రమం నిర్వహించారు . మహిళా మోర్చా , బీసీ మోర్చా,, ఎస్టి మోర్చా, మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో కమిటీలు నియమిస్తున్నట్లు చెప్పారు. జీలుగుమిల్లి మండల బిజెపి అధ్యక్షుడు గుడ్ల రాంబాబు మండల ఉపాధ్యక్షుడు: వీరంకి బాల సుబ్రహ్మణ్యం,బుగ్గల శివరామకృష్ణ, కోలా చంద్రకళ, గుజ్జు శివకృష్ణ,పేరం జగదీష్, మండల ప్రధాన కార్యదర్శి లుగా పులగం వెంకట సుబ్బారెడ్డి, నల్లమోతుల లక్ష్మయ్య , మండల కార్యదర్శి లుగా కక్కిరాల రాము, అలవాల సోమిరెడ్డి,ఊడ శ్రీను, రాయి పవన్ కుమార్, పి వీ ఎస్ మూర్తి, పోరూరి కృష్ణ కుమార్ ట్రెజరర్: గుజ్జు ప్రసాద్ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆర్వో వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## విలేఖరి పై దాడి చేసిన వారిని శిక్షించాలని వినతులు





ప్రజాభూమి, వేలేరుపాడు

ప్రజాశక్తి విలేకరి మల్వాడి రామారావుపై దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలని మంగళవారం వేలేరుపాడు మండల పాత్రికేయులు బృందం తాసిల్దార్ కి ,ఎస్సై కు వినతి పత్రాల అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా పనిచేసే పాత్రికేయులపై అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు విచక్షణారహితంగా దాడికి పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇటువంటి నాయకులను కఠినంగా శిక్షించాలని తాసిల్దార్ డివి సత్యనారాయణ కు, ఎస్సై రామారావుకు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు జోగినేని అనిల్ కుమార్, ఈగలపాటి శివాజీ, శివరామకృష్ణ, ఎస్ కే రఫీ, దాసరి శివరామకృష్ణ, ఎస్.కె నకిమ్ ,వాసిరెడ్డి జగన్, మామిడి మధు తదితరులంతా ఉన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు జ్ఞాన జ్యోతి శిక్షణా పథకంపై శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి ముద్దనూరు



మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు జ్ఞాన జ్యోతి పథకం పై ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం జిల్లా పరిషత్తు బాలికల పాఠశాల ఆవరణంలో ఎం,ఈ,ఓ,ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలోకార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలవలపాటి ముకుంద రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు శివ ప్రసాద్,నాగేశ్వర నాయక్ పాల్గొనడం జరిగినది, ఈ సందర్భంగా మండల విద్యాధికారులు అంగన్వాడి టీచర్లకు జ్ఞాన జ్యోతి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించి, విద్యార్థులకు అంగన్వాడి పాఠశాలలో నే అక్షర జ్ఞానం, బావోద్వేగం, భాష నైపుణ్యం పెంపొందుతాయని, మీరందరూ ఈ శిక్షణ కార్యక్రమంలో కొన్ని మెలకువలు తెలుసుకొని విద్యార్థులందరికీ అక్షర జ్ఞానం, భాష నైపుణ్యాలను విద్యార్థులందరికీ నేర్పించాలని తెలియజేయడమైనది, ఈ కార్యక్రమంలో మండల సీడీపీఓ ముంతాజ్ బేగం పాఠశాల ప్రధానోపాధ్యాయులు %ఱ్రా% లు ప్రభాకర్ రెడ్డి, విజయ్ కుమార్, మహేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగినది

## నందమూరి తారకరత్నను ఎన్నటికీ మరువలేము

### ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనతో అర్బన్ కార్యాలయంలో కార్యక్రమం

ప్రజాభూమి, అనంతపురము



నందమూరి తారకరత్నను సినిమా రంగంలోనే కాకుండా, తెలుగుదేశం పార్టీ శ్రేణులుగా.. నందమూరి అభిమానులుగా ఎప్పటికీ మరువలేమని అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో నందమూరి తారకరత్న 2వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు ర్పించారు. తారకరత్న అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే సూచనల మేరకు తారకరత్న వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్టు చెప్పారు. ఆయన మరణించి రెండేళ్లైనా ఆయన జ్ఞాపకాల్ని మరవలేకపోతున్నామన్నారు. ఓ వైపు సినిమాల్లో రాణిస్తూనే.. ఇంకోవైపు పార్టీకి సేవలందించారన్నారు. ఒకసారి 9 సినిమాలకు సైన్ చేసి రికార్డ్ సృష్టించారన్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో ఆయన నిలబడ్డారన్నారు. కేవలం నటుడు, టీడీపీ నాయకుడిగానే కాకుండా ఒక మంచి మనస్తత్వం ఉన్న మనిషిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఎప్పుడు ఎవరు కలిసినా ఎంతో ఆప్యాయంగా పలుకరించేవారన్నారు. టీడీపీ మళ్లీ అధికారంలోకి రావడానికి ఆయన శ్రమించారన్నారు. అయితే ఇలా అనుకోకుండా మరణించడం నేటికీ మరువలేకున్నామన్నారు. ఆయన ఇప్పుడు బ్రతికి ఉంటే కచ్చితంగా ఎంతో సంతోషించేవారన్నారు. తారకరత్నను తెలుగు ప్రజలు, ముఖ్యంగా టీడీపీ శ్రేణులు ఎప్పటికీ మరువలేరన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహా, టీడీపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెఏం భాష, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు మణికంఠ బాబు, బెస్త అంజి, మున్వర్, రామలింగం, టైలర్ శీన, రజాక్, కరణం సత్తి, హరి, నూర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాశక్తి విలేఖరి రామారావు పై ఆ మండల టిడిపి అధ్యక్షుడు వేణుగోపాల్ చేసిన దాడికి జర్నలిస్టులు ఖండన

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు

పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండల ప్రజాశక్తి విలేఖరి రామారావు పై ఆ మండల టిడిపి అధ్యక్షుడు వేణుగోపాల్ చేసిన దాడిని ఏలూరు జిల్లాలోని అన్ని జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వేణుగోపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం యూనియన్లకు అతీతంగా ఏలూరు, దెందులూరు నియోజకవర్గ జర్నలిస్టు లంతా ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ కు వినతి పత్రం అందజేశారు. స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహం వద్ద నుంచి ఎస్పీ కార్యాలయం వరకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, సామ్నా ఇతర జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు హాజరై ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు కెపికె కిషోర్, ఐజెయూ కార్యవర్గ సభ్యులు జి.వి.ఎస్.ఎన్ రాజు, ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. మాణిక్యరావు, ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర మాజీ




కార్యదర్శి జి. రఘురామ్, ఏపీడబ్ల్యు జె ఫ్ జిల్లా అధ్యక్షులు జబీర్, ప్రజాశక్తి అడ్వర్టైజ్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ తిరుపాల్ రెడ్డి, ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ పి. గంగరాజు తదితరులు ఎస్పీతో మాట్లా డుతూ సమాజంలో ప్రజా సమస్యలపై నిరంతరం శ్రమిస్తూ ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగటం బాధాకరం అన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన వారిపై జర్నలిస్టులు వార్తలు రాయటం సహజమే అని, కానీ అలాంటి వార్తలు రాసినందుకు ఆ మండల టిడిపి అధ్యక్షులు వేణుగోపాల్ ప్రజాశక్తి విలేకరిని నానా దుర్భాషలు ఆడటమే కాకుండా చంపుతానని బెదిరించటం దారు ణం అన్నారు. ఇలాంటి ఘటనలు అక్కడక్కడ జరుగుతున్నాయని, ముఖ్యంగా రాజకీయ నాయకులు వాళ్ల తప్పులు ఎత్తిచూపితే విలేకరులను బెదిరించడం, దాడి చేయటం చేస్తున్నారని, ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై వెంటనే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ అధినేతలు కూడా ఇలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, అహర్నిశలు సమాజం మేలు కోసం పాటుపడుతున్న జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. ఎస్పీ స్పందిస్తూ ఫిర్యాదును పై అధికారులకు పంపించడం జరుగుతుందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, బి.కె కిషోర్, ఉర్ల శ్రీనివాస్, రామ కృష్ణరాజు, రియాజ్, దేవరపు విజయ్,శీర శ్రీనివాస్, పోతు రాజు,ముద్రగడ భరత్, రత్నకుమారి, బాల సౌరీ, హరీష్ , సుబ్బారావు, వి శివప్రసాద్, నారాయణరాజు, వెంకట్రావు, మహేష్, బ్రహ్మం, నాని, శేఖర్, ప్రసాద్, కృష్ణ, శ్యామ్, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులను తరలించడంలో ఉన్న శ్రద్ధ, వారికి సౌకర్యాల కల్పనలో లేదు.

**ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, భూనాష్టపరిహారం పూర్తి చేయలేదు?**

**పునరావాస కాలనీ లే పూర్తికాలేదు. నిర్వాసితులను ఎలా తరలిస్తారు.?**

**18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్, పునరావాసం కల్పించాలి లేదంటే ఉద్యమం తప్పదు.**

**గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, అన్ని పరిహారాలు చెల్లించి, పునరావాసంలో అన్ని సౌకర్యాలు కల్పించి అప్పుడు తరలించాలి.**






ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండలంలోని 41.15 కాంటూర్ లో గల గ్రామాలను పునరావాస కాలనీలకు తరలిస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందనీ, నిర్వాసితులను తరలించడంలో ఉన్న శ్రద్ధ, వారికి సౌకర్యాల కల్పనలో లేదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ నిర్వాసితులకు ఇచ్చినటువంటి కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు నేటి వరకు కల్పించలేదని. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచలేదని అంగన్ వాడి, స్కూల్ భవనాలు పూర్తిగా నిర్మించలేదని, అటువంటి అప్పుడు నిర్వాసితులను అక్కడికి పంపి ఎక్కడ ఉంచుతారు అని ప్రశ్నించారు. ముంపులో ఉన్నటువంటి గ్రామాలలో పోడు మరియు జిరాయితీ, అసైన్డ్ భూములకు నష్టపరిహారం నేటి వరకు అందించలేదనీ అన్నారు. చొక్కనపల్లి గ్రామానికి పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయిగూడెం మండలం రామన్నగూడెంలో కాలనీ నిర్మించారని వారికి రావలసిన భూమికి భూమి నేటి వరకు అధికారులు చూపించలేదని, వారు అక్కడికెళ్లి ఏం చేసుకొని బతుకుతారు అని ప్రశ్నించారు. కొటారు గుమ్ము గ్రామంలోని కొండరెడ్ల కుటుంబాలకు మారేడుపూడి గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో దాదాపు 270 ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చారని వారి గ్రామాన్ని ఖాళీ చేస్తామంటున్నారు కానీ వారి భూమికి పరిహారం ఇస్తారా వారి బతుకుదెరువు పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. గ్రామాలనే ఖాళీ చేయాలనుకుంటే సత్వరమే అట్టి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి భూ పరిహారాలు మొత్తం చెల్లించి పునరావాస కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పించి అప్పుడు తరలించాలని అన్నారు. 2017 కట్ ఆఫ్ తేదీ ప్రకటించి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకుల కు ఆర్ అండ్ ఆర్, పునరావాసం లేకుండా చేసింది ఈ ప్రభుత్వాలు కాదా?వారి పరిస్థితి ఏమిటి? ఈరోజు అక్కడికి వెళ్లి వారి భార్య పిల్లలతో ఎక్కడ జీవనం సాగించాలి? ఇదేమి ప్రభుత్వానికి పట్టదా? వారి బ్రతుకులు రోడ్డుపాలేనా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్, పునరావాసం కల్పించాలి లేదంటే ఉద్యమం తప్ప దని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు సున్నం రాజులు, సోయం చినబాబు, మండల కమిటీ సభ్యులు పోడియం శ్రీరామ్మూర్తి, ఫంకు సత్తి బాబు, గుండుపూడి లక్ష్మణరావు, శీరపు తాతబాబు, కమ్మచిచ్చు సత్యనారాయణ, కారం సుందరయ్య, కారం సత్తిబాబు, తుర్రం బాబురావు, వడ్లాది రమేష్ పాల్గొన్నారు.

## ఐదేళ్ల అధికారంతో ఆంధ్రాను అంధకారంలోకి నెట్టేశారు

**జగన్ అసమర్థ పాలనతో రాజధాని లేకుండా పోయింది**

**భావితరాల భవిష్యత్తు కోసం రాష్ట్రాన్ని పునర్నిమిస్తున్నాము**

**ఏడు నెలల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాం**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం చరిత్రాత్మక అవసరం**

**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

పజాభూమి, అమరావతిమాచర్ల –



ఒక్క అవకాశం అంటూ వచ్చి... ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ను అంధకారంలోకి నెట్టేశారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ పల్నాడు జిల్లా పరిధిలోని మాచర్ల నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి మంగళవారం నాడు ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని కారంపూడి, చుట్టుపక్కల ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి., అక్కడి ఉపాధ్యాయులను, పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం చరిత్రాత్మక అవసరం అని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటూ ఎంతో విలువైనదని... ఒక్క ఓటు కూడా వృధా కాకుండా పోలింగ్ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక నేతలకు దిశా నిర్దేశం చేశారు. సాధారణ ఎన్నికలకు భిన్నంగా బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్థులకే వేసే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు. జగన్ విధ్వంస పాలన నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం భావితరాల భవిష్యత్తు కోసం ఆంధ్రప్రదేశ్ పునర్నిమాణం చేపట్టిందని వివరించారు.

వైసీపీ నేతల ఆదాయం ఘనం... ప్రజలపై రెట్టింపు భారం...

ఎన్నికల ప్రచారం అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మీడియాతో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయిల అప్పులతో రాష్ట్రాన్ని ఊబిలోకి నెట్టేశారని తెలిపారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో వైసీపీ నేతలు అక్రమంగా కోట్ల రూపాయిల ప్రజా ధనాన్ని లూటీ చేశారని ఆరోపించారు. అదే సమయంలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం రెట్టింపయ్యిందన్నారు. కనీసం రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేశారని విమర్శించారు. అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు పోలవరం నిర్మాణాల వ్యయం కూడా రెట్టింపు అయ్యిందని మంత్రి వాపోయారు. ప్రస్తుతం డయాఫ్రం వాల్ నిర్మాణానికి వెయ్యి కోట్ల రూపాయిలు ఖర్చు అవుతుందని, ఇది గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఒక్క నిదర్శనం మాత్రమేనని పేర్కొన్నారు. అన్ని వ్యవస్థలనూ జగన్ అండ్ కో భ్రష్టు పట్టించారని స్పష్టం చేశారు. నింగి నుంచి నేల వరకు అన్నట్లు... ఇసుక, మట్టి, గనులు, తీర ప్రాంతాలు, ప్రకృతి వనరులనూ ఐదేళ్లు అడ్డగోలుగా దోచేశారని ఆయన మండి పడ్డారు. ప్రజలు అధికారం ఇస్తే... రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లారని మండి పడ్డారు. ఇంత చేసినా... ఇంకా జగన్ దుర్మార్గపు ఆలోచనలతో అబద్ధాలు చెబుతున్నారని, ప్రజలందరూ ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి సూచించారు.

వైసీపీ ప్రభుత్వంలో నెలవారీ జీతాలూ గగనమే....

గడిచిన ఏడు నెలల కాలంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంత్రి గొట్టిపాటి వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు నెలవారీ జీతాలు ఎప్పుడూ క్రమపద్ధతిలో ఇవ్వలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు, లక్షలాది మందికి పెన్షన్లను.. ప్రతి నెలా ఒకటో తారీఖున జమ చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామన్నారు. వెయ్యి కోట్లతో రోడ్లకు మరమత్తులు చేశామని వెల్లడించారు. రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణాలను పునఃప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వ్యవస్థలూ ధ్వంసమయ్యాని చెప్పారు. సీఎం చంద్రబాబు దార్శనికతతో రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటుదని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కుకు సీఎం చంద్రబాబు చొరవతోనే కేంద్రం రూ.10 వేల కోట్లు కేటాయించిందన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్య పాలనతో రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా... ప్రజా సంక్షేమంలో రాజీ లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటేసి వారిని గెలిపించాలని కోరారు. కృష్ణా, గుంటూరు జిల్లాల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డితో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్విరామం గా సాగుతున్న డొక్కా సీతమ్మ క్యాంటీన్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు ,గోన శివ,అడబాల వీరబాబు, సలాది కనకరాజు,గనుకుల నాగార్జున ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జె.ఎన్.టి.యు.కె. అవుట్ సోర్సింగ్ డ్రైవర్లను వేధించే విధంగా ఉన్న సర్క్యులర్ తక్షణమే ఉప సంహరించుకోవాలి

### వైస్ ఛాన్సలర్ మురళీకృష్ణ కు సిఐటియు వినతి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




జె.ఎన్.టి.యు.కె. అవుట్ సోర్సింగ్ డ్రైవర్లను వేధించే విధంగా తాజాగా యూనివర్సిటీ అధికారులు విడుదల చేసిన సర్క్యులర్ తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం వైస్ ఛాన్సలర్ మురళీకృష్ణ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ 2008 లో జె.ఎన్.టి.యు. యూనివర్సిటీ గా అభివృద్ధి చెందినప్పటి నుండి వివిధ విభాగాల్లో సేవలు మెరుగుపరచడానికి, మరియు రిటైర్డ్ అయిన రెగ్యులర్ ఉద్యోగుల పనిభారాన్ని భర్తీ చేయడానికి వందల సంఖ్యలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించారని తెలిపారు. వారి నియామకం సందర్భంగానే విద్యార్హతలు, నైపుణ్యం పరిశీలించారని గమనించాలన్నారు. తాజాగా ఇచ్చిన సర్క్యులర్ డ్రైవర్స్ ను వేధించే విధంగా ఉందన్నారు. చాలీచాలని జీతాలతో ఏళ్ళ తరబడి సేవలు అందిస్తున్న జె.ఎన్.టి.యు.కె. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సేవలను ఉన్నతాధికారులు గుర్తించాలన్నారు. ఎవరైనా చిరుద్యోగులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే వారి దృష్టి కి తీసుకు వచ్చి సరిదిద్దాలి తప్ప పొట్ట మీద కొట్టడం సమంజసం కాదన్నారు. డ్రైవర్స్ విషయం లోనే కాదని ఇతర విభాగాల్లో సేవలు అందిస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల కూడా అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. దీనిపై వైస్ ఛాన్సలర్ మురళీకృష్ణ స్పందిస్తూ కమ్యూనికేషన్ గ్యాప్ తో జరిగిందని , తమ వల్ల డ్రైవర్స్ కే కాదు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎవ్వరికీ అన్యాయం జరగదన్నారు. విసి ని కలిసిన వారిలో పలివెల వీరబాబు తో పాటు సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకట రమణ, జిల్లా కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉంటూ.. చాకచక్యంగా వ్యవహరించాలి...

### రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

### పీవో, ఏపీవో, సెక్టోరల్ అధికారులకు కలెక్టరేట్లో తొలి విడత శిక్షణ

ప్రజా భూమి ప్రతినిదివిశాఖపట్టణం,

ఎన్నికలకు సంబంధించిన విధుల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చాకచక్యంగా వ్యవహరించాలని పీవో, ఏపీవో, సెక్టోరల్ అధికారులనుద్దేశించి రిటర్నింగ్ అధికారి, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పీవోలు, ఏపీవోలు, సెక్టోరల్ అధికారులకు కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం నిర్వహించిన తొలి విడత శిక్షణా కార్యక్రమంలో ఆయన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎన్నికల విధులను ఎన్నిసార్లు నిర్వహించినప్పటికీ, ఏమాత్రం అలసత్వం చూపించకూడదన్నారు. ఎప్పటికప్పుడు నిబంధనలు మారుతూ ఉంటాయని, కొత్త ఆదేశాలు వస్తుంటాయని, వాటన్నిటినీ చదవి అర్థం చేసుకోవాల్సి ఉంటుందని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఏవిధంగా ఉంటే ఆ విధంగానే ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని, సొంత నిర్ణయాలు పనికిరావని స్పష్టం చేశారు. బ్యాలెట్ పత్రాల ద్వారా జరిగే ఎన్నికలకు, ఈవీఎంల ద్వారా జరిగే ఎన్నికలకు మధ్య కొన్ని తేడాలు ఉంటాయని, వాటిని ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు. ఎన్నికల సామగ్రి తీసుకొనే దగ్గర నుంచి, ఓటింగ్ పూర్తిచేసి తిరిగి అప్పగించే వరకూ పాటించాల్సిన నిబంధనలు, నింపాల్సిన పత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అధికారులంతరూ తు.చ. పాటించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.ఏఆర్వో, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సుధాసాగర్ లు పీవో, ఏపీవో, సెక్టోరల్ అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. పోలింగ్ ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ తరువాత చేయాల్సిన విధులను పీపీటీ ద్వారా వివరించారు. ఎన్నికల సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు కుంభమేళాలు దోహదం

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ప్రజా భూమి అమరావతి



ఆధ్యాత్మికతకు, సంప్రదాయాలకు కుంభమేళాలు పునాదులని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత అభిప్రాయపడ్డారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదని, కోట్లాదిమంది భారతీయుల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. మంగళవారం ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద భర్త సి.వెంకటేశ్వరరావు, కుమారుడు జగదీష్ తో కలిసి మంత్రి సవిత పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా గంగానదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కుంకుమ, పువ్వులు సమర్పించి హారతి ఇచ్చారు. పితృదేవతలకు తర్పణాలు వదిలి, బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. 'అమృత ఘడియల్లో పవిత్ర నదుల్లో పుణ్య స్నానాలు ఆచరించడం వల్ల మోక్షం లభిస్తుందని పురాణాలు, వేదాలు చెబుతున్నాయి. కుంభమేళాలు భారతీయ ఆధ్యాత్మికతకు, సంస్కృతీ సంప్రదాయాలకు పునాదులు వంటివి. ముఖ్యంగా ధర్మంపై విశ్వాసం పెంపుదలకు, ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు మార్గం చూపుతాయని కోట్లాదిమంది నమ్మకం' అని ఒక ప్రకటనలో మంత్రి సవిత తెలిపారు.

# పట్టబద్రుల ప్రయోజనాలు కాపాడే వ్యక్తి రాజశేఖర్..

### -పట్టభద్రులంతా రాజశేఖర్ కు మద్దతుగా నిలవాలి..

### - రమణయ్య పేటలో విస్తృత ప్రచారం చేపట్టిన "పిల్లి" దంపతులు

ప్రజాభూమి,కాకినాడ రూరల్



పట్టభద్రులంతా తమ ప్రాధాన్యత ఓటు తో మద్దతుగా నిలిచి గెలిపించాలని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు పట్టభద్రుల ఓటర్లను అభ్యర్ధించారు. రమణయ్య పేటలోని గైగోలుపాడు, మురళీధర్ కాలని, బాపన్న దొర కాలని,దండుపుంత,ఏపీ ఐ ఐ సి కాలనీ, ఎఫ్ సి ఐ కాలని,ఏపీఎస్పీ,ఈశ్వర్ నగర్, రాయుడుపాలెం తదితర ప్రాంతాలలో కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్, విశాఖ సౌత్ ఇన్చార్జి, ఎమ్మెల్సీఎన్నికల అబ్జర్వర్ సీతం రాజ్ సుధాకర్, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్, నియోజవర్గ అబ్జర్వర్ కుడుపూడి సత్తిబాబు,టిడిపి శ్రేణులతోపట్టభద్రుల ఇండ్లకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ఓట్లను అభ్యర్ధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి రాజశేఖర్ అని, ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే పట్టబద్రుల ప్రయోజనాలు కాపాడుతారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని అన్నారు. ఎమ్మెల్సీ కూటమి అభ్యర్ధి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక శాతం ఓట్లతో గెలిపించాలని కోరారు.

# కాకినాడ జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రతి ఇంటికి

### సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకునేలా లబ్ధిదారులకు అవకాశం కల్పించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రతి ఇంటి మీద సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పీఎం సూర్య ఘర్ ప్యానల్ ఏర్పాటు పురోగతి, పీఎం కుసుమ్ యోజన కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములు గుర్తింపు వంటి ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఏపీఈపీడీసీఎల్, రెవిన్యూ, ఇరిగేషన్, సర్వే శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానల్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు పీఎం సూర్య ఘర్ పథకం కింద 671 మంది తమ గృహాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకున్నారన్నారు. విద్యుత్తు వాడకాన్ని తగ్గించి, ప్రకృతి సహజ సిద్ధంగా లభించే సోలార్ విద్యుత్ వినియోగం, ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీపై జిల్లాలో విస్తృత అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో ప్రజలు సోలార్ ప్యానల్ తమ గృహాలపై ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. అదేవిధంగా వ్యవసాయంలో సౌర శక్తిని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం కుసుమ్ (ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ యోజన్) పథకం ద్వారా రైతులకు సబ్సిడీపై సౌర పంపులు, పునరుత్పాదక ఇంధన ఆధారిత విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేయడానికి జిల్లాలో అనువైన భూములను గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి జిల్లాలో పోలవరం లెఫ్ట్ కెనాల్ ఆనుకుని ఖాళీగా ఉన్న ప్రదేశాలను సర్వే చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులు సూచించారు.

సమావేశంలో ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్, పోలవరం ఎస్ఈ బి.ఏసుబాబు, డీఆర్డీఏ ఇన్చార్జి పీడీ ఎ.శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ జగ్గంపేట, పెద్దాపురం ఈఈలు బి. వీరభద్రరావు, ప్రభాకర్, ఇతర రెవెన్యూ, సర్వే అధికారులు, ఇరిగేషన్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆప్కాస్ ను రద్దుపరిస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన ఆందోళన పిలుపులో భాగంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కాకినాడలో నగరపాలక సంస్థ మున్సిపల్ అదనపు కమిషనర్కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ అదనపు కమిషనర్ గారికి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సమస్యలు పరిష్కరించాలని, ఫిబ్రవరి 17వ తేదీ న కమిషనర్ లకు వినతిపత్రం అందచేయాలని, ఫిబ్రవరి 19వ తేదీన స్థానిక ఎమ్మెల్యే గారికి వినతిపత్రం అందజేస్తామని, కాకినాడలో ఉన్న మస్తర్ల కార్యాలయం వద్ద నిరసన ఆందోళన నిర్వహిస్తామని, ఫిబ్రవరి 14వ తేదీన కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన ఆందోళన చేపడుతామని ఆయన తెలియజేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుపరిస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమేపర్మినెంట్ పర్మినెంట్ చేయాలని, వీటిని ప్రైవేటు వ్యక్తులకు అంటే బడా కంపెనీలకు, ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పచెప్పుదామని మంత్రి వర్గ సభ్యుల అభిప్రాయాలు పత్రికల్లో ప్రకటించడంపై ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆందోళన చేయాలని పిలుపునిచ్చిందని, ఆ పిలుపులో భాగంగానే ఫిబ్రవరి 24 నుంచి మార్చి 16 వరకు జరగనున్న అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంది జరగనున్న సందర్భంగా ప్రభుత్వం దృష్టికి మా సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటానికి కార్మికుల సనదిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 17 నుండి మార్చి 3 వరకు దశలు వారి ఆందోళన నిర్వహిస్తామని, మార్చి 6న చలో విజయవాడకు కార్మికులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ పారిశుద్ధ్య, ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంపుదల చేయాలని, ప్రైవేట్ కంపెనీ ఏజెన్సీ కుఅప్పుచెప్పద్దని, కాంట్రాక్టర్స్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, 15 సంవత్సరాల స్కూల్స్ స్వీపర్ల వేతనాల పెంచలేదని, సత్వరమే వీరి వేతనాలు పెంచాలని, ఏడాది కాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన, రిటైర్మెంట్ అయినవారిస్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగ కార్మికుల వలె అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలుకు పెంచాలని ,తదితర డిమాండ్ల సాధనకే ఫిబ్రవరి 24 వ తేదీన కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా జరుగుతుంది అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బొబ్బిలి ఈశ్వర రావు, బంగారు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మందపల్లి శ్రీదేవిని పరామర్శించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ( అంబేద్కర్ )

### రాష్ట్ర అధ్యక్షులు మరియు జాతీయ కార్యదర్శి పిట్టా వరప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కలెక్టరేట్ ప్రాంగణంలో పురుగుల మందు త్రాగి కాకినాడ జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న దళిత మహిళ మందపల్లి శ్రీదేవిని కలసి పరామర్శించారు. డాక్టర్లను ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్యసేవలు అందించి ఆమెను కాపాడాలని కోరారు.కుమార్తెలను బంధువులను అడిగి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. బంధువులు చెప్పిన వివరాలు ప్రకారం ముత్తా గోపాలకృష్ణ ఎమ్మెల్యేగా ఉండగా వీరికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వేసిన ఫ్లైఓవర్ నిర్మాణ సమయంలో వీరి స్థలం ఫ్లై ఓవర్ లో పోయిందన్నారు.ఆ పక్కనే వేరొక స్థలాన్ని వీరికి అప్పటి ఎమ్మార్వో 200 గజాల స్థలం ఇవ్వగా దాంట్లో నివాసం ఉంటున్నామని చెప్పారు.జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నల్లమిల్లి వెంకట రామరెడ్డి, కాపు సమాజానికి చెందిన గుర్రాల నాగేంద్రప్రసాద్, అతని కుమారుడు గుర్రాల సత్య అనిల్ కుమార్ దొంగ డాక్యుమెంట్ సృష్టించి స్థలం ఖాళీ చేయాలని కోర్టు నుంచి ఆర్డర్ వచ్చిందని వారిని బెదిరించడం బెదిరించారు అన్నారు. ఆర్డర్లో వీళ్ళు ఉన్న సర్వే నెంబర్ కాకుండా వేరే సర్వే నెంబరు ఉందని మీ భూమి ఇది కాదని ఎంత చెప్పినా వినకుండా తమకున్న రాజకీయ పలుకుబడితో ఖాళీ చేయించడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి వారి హామీ ఇచ్చినా న్యాయం జరగదేమో ఉన్న ఆందోళనతో పురుగుల మందు తాగినట్లు చెప్పారు. కలెక్టర్ పూర్వపరాల పరిశీలించి దస్తావేజు డాక్యుమెంట్స్ అన్నీ పరిశీలించి బాధితురాలు కుటుంబానికి న్యాయం చేయాలని వరప్రసాద్ డిమాండ్ చేశారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ పై బల్క్ వేస్ట్ జనరేటర్స్ తో సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలు ఎక్కువగా వచ్చే ప్రదేశాలైన రైతు బజార్, మార్కెట్, హాస్పిటల్స్, హోటల్స్ మానేజర్లతో మంగళవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి హాని కలుగుతుందని అవి భూమిలో కలిసిపోవడానికి 200 సంవత్సరాలకు పైగా సమయం పడుతుందని. పర్యావరణహితమైన వస్తువులనే వాడాలని మార్కెట్ ప్రదేశాలలో రైతు బజార్లలో హాస్పిటల్లో ఎక్కడాను సింగిల్ యూస్ ప్లాస్టిక్కు నిషేధించాలని దానికి బదులుగా పర్యావరణహితమైన వస్తువులను వాడేందుకు ప్రజలను చైతన్య పరచాలని. ఈ నెల ఆఖరు లోగా ప్రజలందరికీ వాటి గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. మార్చ్ 1, 2025 నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రత్యేక రైడ్లు నిర్వహిస్తారని, ఎవరైనా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని వాడినచో అమ్మినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని భారీ జరిమానా విధిస్తారని, అమ్మేవారి ట్రేడ్ లైసెన్స్ లు క్యాన్సిల్ చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థలో గల రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్లు, మార్కెట్ మేనేజర్లు, హాస్పిటల్ మేనేజర్లు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు, సానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# 41వ డివిజన్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ప్రజా భూమి



రాజమహేంద్రవరం : ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటుతోనే కూటమి అభ్యర్ధి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు సాధించడం ఖాయమని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ పరిధిలోని 41వ డివిజన్లో పరిశీలకులు బత్తుల తాతబాబు, బోళ్ల వెంకట కృష్ణ ప్రసాద్ లతో కలిసి విస్తృతంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల నివాసాలకు వెళ్లి కూటమి అభ్యర్థితో రూపొందించిన కరపత్రాన్ని పంపిణీ చేసి ఓట్లు అభ్యర్ధించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటేనే తమకు న్యాయం జరుగుతుందని పట్టభద్రులు ఆలోచన చేస్తున్నారన్నారు. నిరుద్యోగులు, పట్టభద్రులకు ఇచ్చిన అన్ని హామీలను నేరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆయన వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర టీడీపీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, దినేష్, బుడ్డిగ రవి, స్థానిక టీడీపీ నాయకులు, మహిళలు ఉన్నారు.

## నన్నయ వర్సిటీ నూతన వీసీ గా ఆచార్య ఎస్. ప్రసన్న శ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ నూతన వైస్ ఛాన్సలర్ గా ప్రొఫెసర్ సత్తుపాటి ప్రసన్నశ్రీ ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రసన్నశ్రీ ప్రస్తుతం ఆంధ్ర యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అంతరించిపోతున్న గిరిజన భాషలను కాపాడుకు నేందుకు విశేష కృషి చేసి భగత, గదబ, కొలామి, కొండ దొర వంటి 19 గిరిజన భాషలకు లిపి రూపొందించిన తొలి మహిళామూర్తిగా ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ నిలిచారు. 2022 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా నారీశక్తి పురస్కారాన్ని అందుకున్నారు. 38 సంవత్సరాల బోధనా అనుభవంలో ఎన్నో భాషా, సాహిత్య సంస్కరణలకు కృషి చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 10 సెమినార్లు నిర్వహించి, 60 సెమినార్లుకు హాజరయ్యారు. 125 పరిశోధన వ్యాసాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచురించబడ్డాయి. ప్రసన్నశ్రీ చేసిన సేవలకు నిదర్శనంగా బెస్ట్ టీచర్ అవార్డ్స్, బెస్ట్ ఉమెన్ స్పీకర్ అవార్డు, గిరిజన అరక బ్రహ్మ, దళిత సాహిత్య అకాడమి అవార్డు, ఉమెన్ అచీవర్స్ అవార్డు, నారీశక్తి అవార్డు, ఇండియన్ ఇండిగేనోస్ స్క్రిప్టేర్ అవార్డు వంటి జాతీయ, అంతర్జాతీయ అవార్డులు ఆమెకు లభించాయి. విద్యావేత్తగా, సాహిత్యవేత్తగా, పరిశోధకురాలిగా, సెమినార్స్, వర్క్ షాప్స్, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తూ నిత్య భాషా, సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్న ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ గా నియమించడం హర్షనీయం.

## కూటమి నేతలతో బిజెపి శ్రేణులు ప్రచారం.
### ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ కు మద్దత్తు

ప్రజాభూమి,కాజులూరు.



భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శ్రేణులు ఎన్డీఏ కూటమి ప్రేమతో కలిసి కూటమి ఎమ్మెల్యే తారబత్తులు రాజశేఖర్ మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ మేరకు మంగళవారం రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం



కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలో కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యంతో కలిసి, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు .కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ టిడిపి మండల అధ్యక్షులు పేపకాయల బాబ్జి జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న కుయ్యేరు గ్రామంలోఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్స్ డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు .ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటర్ ని కలిసి బ్యాలెట్ నమూనా ఇచ్చి బ్యాలెట్ నమూనాలో ఒకటవ సీరియల్ నెంబర్ పేరా బత్తుల రాజశేఖర్ కి ఒకటి అంకె వేసి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సత్యం ఓటర్లును కోరారు . కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిని తప్పకుండా గెలిపించేలా అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తరలి పోతున్న రోడ్కిరుప్రక్కల ఇసుక మట్టి
### నిద్రావస్థలో అధికార యంత్రాగం




ప్రజాభూమి అమలాపురం

కూనవరం గ్రామం నుండి డ్రైనేజ్ గట్టుల పై మట్టి యదేచ్ఛగా తరలించుకు పోతున్నా సంబందిత అధికారులు పట్టించుకొనక పోవడంతో మట్టి మాఫియా ఆగడాలు మూడు పువ్వులు ఆరుకాయలు గా విరాజిల్లుతుంది. కాలువలు డ్రైవ్ లు తవ్వి గట్టులు ఎత్తు చేసిన మట్టిని కూడా రాత్రులు తరలించుకు పోతున్నారు. రంగరాజు కోడు కూనవరం డ్రైవ్ ఉప్పలగుప్తం కాలువ లు తవ్వి రోడ్ మార్జిన్‌లలో వేసి న ఇసుక మట్థి ని కూడా తరలించుకు పోతున్నారు. వర్షం పడితే డ్రైవ్ లు పొంగి గట్లు తెగి పోతాయని రైతులు గగ్గోలు పెధుతున్నా మట్థిమాపియా ఆగడాలకు అడ్డుకట్ట వేయ లేక పోతున్నారు. అధికార పార్టీ అండ దండలు వుండటంతో ఈ ప్రాంతంలో అక్రమ చెరువులు తవ్వడం మట్టి తరలించుకు పోవడం నిత్యం జరుగుతున్నా సంబందిత అధికార యంత్రాం గం చర్యలు తీసు కోవడం లేదని ఆయా గ్రామల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక ప్రక్క రోడ్ల మట్టి లారిల వల్ల ట్రాక్టర్లు వల్ల దెబ్బ తింటున్నా పట్టించు కోవడం లేదని వాటి రాక పోకలతో జనవాసాల మధ్య ఇబ్బందులు ఎదురవుతున్నాయని పొలా లగట్లు క్రుంగి పోతున్నాయని ఉన్నతాధికారులు ఇసుక మట్టి తరలి పోకుండా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...!
### డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.

ప్రజాభూమి,కాజులూరు.



పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని మనందరం కూడా నిరోధించాలని ప్రతి ఒక్కరూ సేతి సంచులు వాడాలని సుందరమైన బీచ్ ను పరిశుభ్రంగా ఉంచాలని అలయన్స్



పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఆదేశాల మేరకు మంగళవారం నుంచి 30 రోజులు పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ రెగ్యులర్గా జరుగుతుందని తెలియజేశారు . అలయన్స్ క్లబ్ కాకినాడ రెయిన్బో అధ్యక్షులు అలై బాల త్రిపుర సుందరి మరియు జోన్ చైర్మన్ లక్ష్మీ నాగేంద్ర సహకారంతో అలయన్స్ గవర్నర్ అలై వనం శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి బీచ్ క్లీనింగ్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు.సబిత రెడ్డి, సత్య కుమారి, స్వాతి, దీపిక, మణి, ప్రమీల, మాధురి, నవ్య, చిస్వర్షిత, నాగేంద్ర కల్యాణ్, అన్వేష్, దుర్గా ప్రసాద్, రత్నం రాజు, స్వరూప్, కౌషిక్, చక్రి, జాన్ సుందరం, రెయిన్ బో చిల్డ్రన్ హోమ్ చిన్నారులు మోనా, సుజాత, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ దేశాలకు వెళ్లేందుకు హెల్ప్ డెస్క్ :కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



గల్ఫ్ దేశాలలో ఉపాధి లభిస్తే ఆర్థికంగా కుటుంబాలు నిలదొక్కుకునే అవకాశం ఉంటుందనే ఆశతో ఏజెంట్లు చేతిలో డబ్బు పెట్టి చాలామంది మోస పోతున్నారని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు.సరైన పాస్ పోర్ట్ అనుమతులు జారీ చేయకుండా కేవలం సందర్శన వీసాతో నిరుద్యోగ యువతను పంపుతూ అక్రమాలకు పాల్పడుతున్న సంఘటనలు నేపథ్యంలో ఈ యొక్క అక్రమ దోపిడీకి చెక్ పెడుతూ సరైన మార్గ నిర్దేశంతో విదేశాలు పంపేందుకై స్థానికంగా కలెక్టరేట్ నందు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మంగళవారం స్థానిక గోదావరి భవన్ నందు విదేశాలకు వెళ్లాలనుకునే వారు, వెళ్లి మోసపోయిన వారు, ఏజెంట్లుగా వ్యవహరించిన వారితో గల్ఫ్ ఉద్యోగాలపై అవగాహన సదస్సు, జిల్లా ఔట్రిచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగార్థులను, ఉపాధి కోరుకునే నిరుద్యోగ యువతను మోసం చేసి విదేశాలకు పంపించే అక్రమ ఏజెంట్లు, బలవంతంగా ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు విదేశాలకు వెళ్లాలనుకునే వారికి పూర్తి మార్గ నిర్దేశం చేస్తూ అన్ని అనుమతులతో పంపించేందుకు విదేశీ వ్యవహారాల హెల్ప్ డెస్క్ ను నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఉపాధి కోరుకునే వ్యక్తులను అక్రమ ఏజెంట్లు లక్ష్యంగా చేసు కోవడంతో ఎంతగానో ఆర్థికంగా నష్టపోతున్న నేపథ్యంలో ఈ హెల్ప్ డెస్క్ ను వారికి ఒక దిక్సూచిగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కోనసీమ జిల్లాలో వివిధ మార్గాల్లో మోసపోయామని గత ఆరు మాసాలుగా నిరుద్యోగ యువత నుండి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ యొక్క హెల్ప్ డెస్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగిం దన్నారు. జిల్లా నుండి జీవనోపాదుల కొరకు విదేశాలకు వెళ్లే వారికి ఇటీవల కాలంలో పలు సమస్యలు ఉత్పన్నం అవు తున్నాయని గుర్తిం చడం జరిగిందన్నారు. జీవనోపాదులు ఎక్కడ బాగుంటే అక్కడకు వెళుతున్నారని అక్కడ లీగల్ సమస్యలతో సతమతమవు తున్నారని తెలిపారు. ఇలా వెళ్లాలనుకునే వారితో సమగ్రంగా చర్చించి మార్గ నిర్దేశం చేయాలని దృఢ సంకల్పంతో హెల్ప్ డెస్క్ ను తీసుకురావడం జరిగిందన్నారు. నకిలీ ఏజెంట్లు నమ్మబలికి సరైన పాస్ పోర్ట్ అనుమతులు లేకుండా స్థానికులను మోసాలతో నానా ఇబ్బందులకు గురిచేస్తు న్నట్లు పలు ఫిర్యాదులు అందా యన్నారు. స్థానికంగా కలెక్టరేట్ నందు 15 రోజుల్లో ఏడుగురు సిబ్బందితో సంవత్సరం పొడవునా పనివేళల్లో ఈ హెల్ప్ డెస్క్ పనిచేసే విధంగా ప్రారంభిం చడం జరుగు తుందన్నారు. 22 మండలాలలో విదేశాలకు వెళ్లాలనుకునే వారికి ఈ హెల్ప్ డెస్క్ పూర్తి గా సహకరిస్తుందన్నారు. స్థానికంగా ఒక ఉద్యోగం పేరు చెప్పి విదేశాల్లో వేరొక అసాంఘిక ఉద్యోగం ఇప్పించడం జరుగుతోందని వాటికి కూడా చెక్ పెట్టేందుకు ఈ డెస్క్ ఉపయోగపడుతుం దన్నారు. అనుసురక్షిత ఉపాధి అవకాశాలను మార్కెట్ చేసి నెట్వర్క్‌లను అడ్డుకునేందుకు ఈ డెస్క్ ఉపకరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఏజెంట్ల ద్వారానే విదేశాలకు వెళ్లాలని తద్వారా అక్కడ ఏ ఇబ్బంది వచ్చినా ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహిస్తుందన్నారు. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఈ హెల్ప్ డెస్క్ విదేశాలకు వలస వెళ్లి ఉద్యోగాలు చేయాలనుకునే నిరుద్యోగ యువతకు ఒక వరంగా నిలుస్తుందన్నారు. వలసదారుల రక్షణ చట్టం హైదరాబాద్ ప్రతినిధి అంగర రవికుమార్ మాట్లాడుతూ విదేశీ ఉద్యో గార్థులు లైసెన్స్ పొందిన నియామక ఏజెంట్లతో మాత్రమే సంప్రదించాలని విదేశీ వ్యవహారాల శాఖ సూచిస్తుందన్నారు. విదేశీ ఉద్యోగాల కోసం భారతీయ పౌరులను నియమించు కోవడానికి ఒక వ్యక్తి లేదా ఏజెన్సీకి విదేశాంగ మంత్రిత్వ శాఖ నుండి చెల్లుబాటు అయ్యే లైసెన్స్ తప్పనిసరని స్పష్టం చేశారు. లైసెన్స్ లేకుండా ఇటువంటి నియామకాల్లో పాల్గొనడం 1983 వలస చట్టం యొక్క ఉల్లంఘన అవుతుందని ఇందులో పాల్గొన్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారన్నారు. విదేశీ నియామక ఏజెంట్లు అవసరమైన లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి వలసదారుల రక్షణ (పిఓఇ) కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యాలయం వలసదారుల అనుమతులపైనిశితంగా పర్యవేక్షి స్తుందన్నారు. సురక్షితమైన చట్టబద్ధమైన వలసలను ప్రోత్సహించడానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ సహకారం అవసరమన్నారు. విదేశాలకు వలస వెళ్లే భారతీయుల రక్షణ సంక్షేమమే లక్ష్యంగా ఈ హెల్ప్ డెస్క్ మార్గనిర్దేశం చేస్తుందన్నారు. విజిటర్ పాస్ పోర్ట్ తో కాకుండా, (ఈసీఆర్) ఇమిగ్రేషన్ సర్టిఫికేషన్ రిజిస్టర్ కేటగిరీ పాస్పోర్ట్ హోల్డర్లు మాత్రమే విదేశాలలో ఉద్యోగం పొందడానికి వలసదారుల రక్షణ కార్యాలయం నుండి వలస అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. ఏయే దేశాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నది, ఏ విధంగా చేజిక్కించుకోవాలన్న అంశాలు తదితర వివరాలను విశదీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శివశంకర్ ప్రసాద్, వికాస పీడి కె.లచ్చారావు, డిఎస్డిఓ హరి శేషు, వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్ పాల్గొన్నారు.

## వ్యాయామ విద్య అవసరతను గుర్తించాలి
### - రెవెన్యూ అధికారి బి ఎల్ ఎన్ రాజకుమారి

ప్రజాభూమి,అమలాపురం



వ్యాయామ విద్య యొక్క ఆవశ్యకతను తెలియ జేయడానికి వ్యాయామ విద్యా సెమి నార్ నిర్వహిం చడం సంతోషదాయకమని అంబేద్కర్ కోనసీమ జిల్లా రెవెన్యూ అధికారి బి ఎల్ ఎన్ రాజకుమారి అన్నారు. మంగళ వారం స్థానిక అంబేద్కర్ భవన్ నందు జిల్లాస్థాయి లో సుమారు 237 ఉన్నత పాఠశాలలకు చెందిన వ్యా యామ ఉపాధ్యాయులు తో వ్యాయామ విద్యా సెమి నార్ నిర్వహించారు తొలుతగా జ్యోతి ప్రజ్వలన చేసి డిఆర్ఓ, స్థానిక ఆర్డిఓ కె మాధవి, డీఈవో షేక్ సలీం భాషలు ప్రారం భించారు. ఈ సంద ర్భంగా డిఆర్ఓ మాట్లా డుతూ నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ కేవలం పోటీ తత్వంతో విద్య పట్ల ఆసక్తిని చూపుతున్నారే తప్ప వ్యాయామం పట్ల ఆసక్తి చూపడం లేదని తద్వారా శారీరక మానసిక ఒత్తిళ్ల కు గురై ఆరోగ్యా లను కాపాడుకో లేకపో తున్నార న్నారు విద్యతో పాటుగా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్ర జాతి స్థాయిలలో రాణించి జిల్లాకు క్రీడా పరంగా మంచి గుర్తింపును తీసుకు రావ డంలో వ్యాయామ ఉపాధ్యా యులు కీలక భూమిక పోషిం చాలని ఆమె పిలు పునిచ్చా రు . ప్రతి ఒక్కరిలో మానసిక రుగ్మతలను తొలగిస్తూ మానసిక ప్రశాంతతను పెంపొందించాలని అదేవిధంగా క్రీడల పట్ల ఔన్నత్యాన్ని ప్రదర్శించే విధంగా అన్ని విధాలుగా ప్రోత్సాహన్నీ అందించా లన్నారు. స్థానిక ఆర్డిఓ కే మాధవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో వ్యాయామానికి లేదా నడకకు కొంత సమయం వెచ్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరు విద్య పట్ల ఏ విధమైన ఆసక్తిని చూపు తున్నారో అదే స్థాయి లో వ్యాయామాన్నీ అలవర్చు కొని మానసిక, శారీరక ఉల్లా సాన్ని మంచి ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. ఇటీవల నిర్వ హించిన కోనసీమ క్రీడ ఉత్స వాలు విజయవంతం కావ డంలో వ్యాయామ ఉపాధ్యా యులు ఎంత గానో కృషి సల్పారని ఈ సందర్భంగా ఆమె వారిని అభినం దించారు. ఈ సెమినార్లో వ్యాయామ విద్య యొక్క ప్రాముఖ్యత, వివిధ రంగాల ద్వారా ఎలా అభివృద్ధి చేయాలనే విషయాలపై చర్చలు నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా తెలిపారు. అంతే కాకుండా వ్యాయామ విద్యకు సంబంధించిన కొత్త పరిశోధ నలు సాంకేతికతలను గూర్చి ఈ సెమినార్లో చర్చించడం హర్షనీయమన్నారు . వ్యాయామ విద్య యొక్క ప్రాముఖ్యతను విద్యార్థినీ విద్యార్థులకు తెలియ చెబుతూ ఆ దిశగా సంపూర్ణంగా చైతన్య పరచాలని పిఈటిలను ఆదేశించారు వ్యాయామ విద్యకు సంబంధించిన కొత్త విషయాలను చర్చించి.వ్యాయామ విద్యను అభివృద్ధి చేయడానికి మార్గాలను అన్వేషించా లన్నారు.వ్యాయామ విద్యలో నిపుణులను ఒకచోట చేర్చి వ్యాయామ అభివృద్ధికై ఆలోచనలను జ్ఞానాన్ని పంచుకోవా లన్నారు. వ్యాయామ ఉపాధ్యా యులు తమ పరిధిలోని విద్యార్థినీ విద్యార్థులను అన్ని విధాలుగా చైతన్యపరచి శారీరక మానసిక దృఢ త్వానికి తగిన ప్రోత్సాహాన్ని అందించి ఆరోగ్యకర సమాజ స్థాపన దిశగా వ్యాయామ ఉపాధ్యా యులు తమ వంతు కృషిని సల్పాలని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా రెండవ అదనపు జడ్జి వి నరేష్, ఉప విద్యా శాఖ అధికారి పి వీ సుబ్రహ్మ ణ్యం, ప్రసాద్ శ్రీనివాస్ గౌరీ శంకర్ గణపతి రామారావు పాల్గొన్నారు..

## పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల సమావేశం...!


ప్రజాభూమి రామచంద్రపురం.



పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల సమావేశం సహాయ సంచాలకులు ఓ. రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి రామచంద్రపురం,కె. గంగవరం,కాజులూరు మండలాల పరిధిలోని ఉద్యోగులతో పాటు, గోపాలమిత్రలంతా హాజరయ్యారు. స్థానిక పశుసంవర్ధక శాఖ ఆసుపత్రి నందు జరిగిన ఈ సమావేశంలో ఉద్యోగుల పనితీరు, విధి విధానాలపై సహాయ సంచాలకులు ఓ. రామకృష్ణ మాట్లాడారు. ఈ మేరకు ఆయన గెజిటెడ్ అండ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లుకి తమ శాఖ ఉద్యోగులు 50 మంది నుంచి వసూలైన సభ్యత్వ రుసుము 15 వేల రూపాయలు నగదును అందజేశారు. ఈ సమావేశంలో ఏడి రామకృష్ణ మాట్లాడుతూ సంఘ ప్రతిష్టతకు తాను ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు. అనంతరం మాధవరపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులంతా ఐక్యంగా ఉన్నప్పుడే తమ సమస్యలను పరిష్కరించు కోగలుగుతారని అన్నారు. తమ శాఖ ఉద్యోగుల ద్వారా నూటికి నూరు శాతం సభ్యత్వాలను నమోదు చేయించిన పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు రామకృష్ణను ఆయన ప్రశంసించారు. మిగిలిన శాఖల ఉద్యోగులంతా వీరిని స్ఫూర్తి గా తీసుకుని ఉద్యోగుల సంఘం సభ్యులుగా చేరాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఉద్యోగులు తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం సంఘ సభ్యత్వాన్ని చెల్లించాలని ఆయన సూచించారు. అలాగే ఉద్యోగులంతా సంఘ బలోపేతానికి పాటుపడాలని ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల నుంచి అధిక శాతం సభ్యత్వాలను చేర్పించడంలో సఫలీకృతమైనందుకు తాలూకా ఉద్యోగుల సంఘం నాయకులు పశుసంవర్ధక శాఖ ఏడి రామకృష్ణకు దుస్సాలువా తో చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఎన్జీవో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిక్కాల సూర్యారావు, కార్యదర్శి కె. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నైనాల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి మాధవరపు కాశీ విశ్వేశ్వర రావు, ఇంకా గొల్లపల్లి కృష్ణ తదితర జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## జీబీఎస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### - రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో 2 కేసులు- ప్రభుత్వాసుపత్రి సందర్శలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాభూమి రాజమహేంద్రవరం:



గుల్లైన్ బారో సింద్రోమ్ (జీబీఎస్) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి లక్షణాలు కనిపించగానే అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. మంగళవారం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు జీపీఎస్ కు ముందస్తు జాగ్రత్త చర్యలపై వైద్యులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 16 కేసులు నమోదు అయ్యాయని, రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో 2 కేసులు వస్తే పరీక్షల కోసం కాకినాడ పంపించారని చెప్పారు. జీపీఎస్ తో బాధపడేవారి కోసం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసోలేషన్ రూం ఏర్పాటు చేశారని, అవసరమైన మందులు, ఇంజెక్షన్లు సిద్ధంగా ఉంచారని తెలిపారు. ఈ వ్యాధి అనుమానిత లక్షణాలు కనిపించగానే అశ్రద్ధ చేయకుండా వైద్యులను కలవాలని కోరారు. జీబీఎస్ వస్తే శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పొరపాటున ఫెరిఫెరల్ నరాలపై దాడి చేయడంతో కండరాల బలహీనత, తిమ్మిర్లు రావడం,కాళ్ళు చచ్చబడి పోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని ఆయన వివరించారు. జీబీఎస్ కాళ్ళలో ప్రారంభమ్ పైవరకు వ్యాపిస్తుందని, తిమ్మిర్లు, నడవలేని స్థితి సంభవిస్తుందని, అటువంటి స్థితి కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందితే ఎటువంటి ప్రమాదం ఉండదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. సాధారణ జలుబుగా ఈ వ్యాధి ప్రారంభమవుతుందని అజాగ్రత్తగా ఉంటే ప్రాణాపాయం సంభవిస్తుందని హెచ్చరించారు. 85 శాతం మందిలో ఎటువంటి చికిత్స అవసరం లేకుండానే తగ్గిపోయే అవకాశం ఉందని,15 శాతం కేసుల్లో మాత్రమే ఇమ్యూనో గ్లోబులిన్ ఇంజెక్షన్లు ఇవ్వాల్సిఉందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. ఈ తరహా అనారోగ్య సమస్యలం కనిపించగానే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి తగు వైద్యం పొందాలని కోరారు. ఒక పేషెంటుకు ఐదు రోజులపాటు ఐదు ఇంజెక్షన్లు ఇవ్వాల్సి ఉంటుందని, బయట ఈ ఇంజెక్షన్ ఖరీదు రూ. 20 వేల వరకు ఉంటుందని చెప్పారు. ప్రభుత్వాసుపత్రిలో దీనిని ఉచితంగా చేస్తారని భరోసా ఇచ్చారు. రాజమండ్రిలో ఈ వైరస్ నిర్ధారణ పరీక్షలు చేసే అవకాశం లేదని అందుకే కాకినాడ పంపించారని తెలిపారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసోలేషన్ రూం ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర టీడీపీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, మరుకుర్తి రవి యాదవ్, ఆసుపత్రి కమిటీ సభ్యులు కేబుల్ మురళి, గుత్తుల సత్యనారాయణ, చాపల చిన్న రాజు, దుత్తరపు గంగాధర్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

ప్రజాభూమి



# అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

## -పిల్లల అభివృద్ధి, బాల్య ఆరంభ దశపై ప్రాముఖ్యత- సిడిపిఓ వి.సునీత

ప్రజాభూమి, వేంపల్లె



జ్ఞానజ్యోతి కార్యక్రమంపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందు మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లల అభివృద్ధి, బాల్య ఆరంభ దశ ప్రాముఖ్యతను జాతీయ విద్యావిధానం తెలియజేస్తుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా వయసుకి తగిన ఎర్లీ చెల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఇసిసిఇ) ప్రీ స్కూల్ కృత్యాలు, అలాగే మహిళా, శిశు సంక్షేమ శాఖ అందించిన ప్రీ స్కూల్ కిట్లను ఉపయోగించడం, అంగన్వాడీ విద్యా ప్రణాళికను అమలు చేయడంలో సామర్థ్యాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు స్వర్ణలత, నాగరత్న, ఎంఇఓ స్టాలిన్, పాఠశాల హెచ్ఎం శివమునెమ్మ, డిఆర్పీలు ప్రతాప్ రెడ్డి, రాజు, దస్తగిరి పాల్గొన్నారు.

# అనాధవృద్ధులకు అన్నదానం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక అమ్మ అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అనకాపల్లి బిజెపి ఎంపి సీఎం రమేష్ నాయుడు జన్మదినం సందర్భంగా మంగళవారం ఆ పార్టీ నాయకులు వేడుకను ఘనంగా నిర్వహించారు. వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అలాగే పండ్లు-స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర, శివకృష్ణ, వెంకటేష్, విష్ణువర్ధన్, మణీ, శ్రీను, పవన్, కేశవ, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

%ళి6:06 జూఎ, 18/02/2025ఠి% ం91 94404 71250: ప్రశాంతంగా బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలు ప్రజాభూమి ముద్దనూరు స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాల అభ్యర్థుల ఎంపిక ప్రశాంతంగా జరిగింది. బిసి కార్పొరేషన్ ద్వారా 30 యూనిట్లు మంజూరు కాగా బీసీ మైనార్టీ ఓసి సంబంధించిన నిరుద్యోగ యువతీ యువకుల నుండి దాదాపు 300 దరఖాస్తులు వచ్చాయి, అధికారులు బ్యాంకు సిబ్బంది దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి రుణాలను మంజూరు చేస్తామని తెలిపారు.

# చెరువు కట్టను పరిశీలించిన ఇరిగేషన్ అధికారి

ప్రజా భూమి ముద్దనూరు



స్థానిక జమ్మలమడుగు ముద్దనూరు మార్గ మధ్యలో ఉన్న చెరువును మంగళవారం మైనర్ ఇరిగేషన్ అధికారి ఎ ఇ వెంకటసుబ్బయ్య పరిశీలించారు. గతంలో మరమ్మతులు చేసిన చెరువు కట్ట తెగిపోవడంతో దాన్ని మళ్లీ నిర్మాణం చేపట్టేందుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని ఆయన తెలిపారు. అలాగే చెరువులో మట్టి తవ్విన గుంతలను పరిశీలించి చెరువులో అనుమతులు లేకుండా మట్టిని అవగాహన లేకుండా తీసుకెళ్లకూడదని అలా తీసుకెళ్తే చెరువు కట్టకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# పిహెచ్సి వైద్యులకు ఘన సన్మానం

ప్రజాభూమి, వేంపల్లె




మండలంలోని తాళ్లపల్లి పిహెచ్సి వైద్యులు డాక్టర్ స్వాతిసాయి, డాక్టర్ నిజాముద్దీన్ లకు ఆయా పిహెచ్సి వైద్యులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. మంగళవారం పిహెచ్సిలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. నిట్ పిజి -2024 నందు ప్రతిభ చూపిన డాక్టర్ స్వాతిసాయి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో రానించారు. కర్నూలు మెడికల్ కళాశాల నందు ఎండి జనరల్ మెడిసిన్ విభాగంలో ఆమె ప్రవేశం పొందారు. అలాగే సిద్దార్థ మెడికల్ కళాశాల నందు ఎండి పథాలజీ విభాగంలో ప్రవేశం పొందారు. వీరి పట్ల పిహెచ్సి సిబ్బంది హర్షం వ్యక్తం చేసి, అభినందించారు. ఈ సన్మాన సభలో ఆయా పిహెచ్సి వైద్యులు శివప్రసాద్, మహమ్మద్ తాహా, శరణ్య, హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు వెంకటలక్షుమ్మ, అంకయ్య, సిహెచ్ఓలు, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

## - వైద్య సేవలు అందించిన డాక్టర్ గురు అభిలాష్

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని డాక్టర్ ఎస్ఎఫ్ బాషా హాస్పిటల్ లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి వేంపల్లె పట్టణంలోనీ ప్రజలు, చూట్టు ఉన్న గ్రామాల ప్రజలు విచ్చేశారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ గురు అభిలాష్ వ్కెద్య సేవలు అందించారు. అలాగే దాదాపు 150 మందికి ఉచితంగా పరిక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 30 మందికి అభిలాష్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో ఆపరేషన్ కీ రెఫర్ చేసినట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, డాక్టర్ షాహీన్, వైస్ ఎంపిపి బాబా షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలు

ప్రజాభూమి ముద్దనూరు



స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాల అభ్యర్థుల ఎంపిక ప్రశాంతంగా జరిగింది. బిసి కార్పొరేషన్ ద్వారా 30 యూనిట్లు మంజూరు కాగా బీసీ మైనార్టీ ఓసి సంబంధించిన నిరుద్యోగ యువతీ యువకుల నుండి దాదాపు 300 దరఖాస్తులు వచ్చాయి, అధికారులు బ్యాంకు సిబ్బంది దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి రుణాలను మంజూరు చేస్తామని తెలిపారు.
:

# సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్ :ఎన్ డి ఏ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలి

## కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి డిమాండ్

ప్రజా భూమి, కడప సిటీ :



ఎన్నికల ముందు చెప్పిన హా మీలన్నీ నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి కూటమి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.మం గళవారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వై.ఎస్.షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు.ఎన్.డి. విజయ జ్యోతి, అధ్వర్యంలో థాలీ భజావో కార్యక్రమం పేరి ట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర ప్లేట్లు- స్పూన్లతో పెద్ద శబ్దం చేస్తూ మొద్దు నిద్రలో ఉ న్న కూటమి ప్రభుత్వాన్ని నిద్ర లేపే ప్రయత్నాన్ని కాంగ్రెస్ నా యకులతో , కార్యకర్తలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చే పట్టారు.ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి 8నెలలు, 6రోజులు అయినది. ఇప్పటివరకు సంక్షేమ పెన్షన్లు, ఉచిత గ్యాస్ తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, పథకాలను అమలు చేయలేదన్నారు.కమి టీలతో ,ప్రణాళికలతో కాలయా పన చేస్తున్నారన్నారు.బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అని,సూపర్ సిక్స్ పథకాలు అ మలు చేయకుండా మూలన పెట్టారన్నారు.యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లే దా నెలకు రూ.3000 రూపా యలు నిరుద్యోగ భృతి, స్కూ లుకు వెళ్లే ప్రతి విద్యార్థికి సంవ త్సరానికి రూ.15000, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి రూ.15000 ఇ స్తామని చెప్పి ఇప్పుడు ఆమా టే ఎత్తడం లేదన్నారు, ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం,ప్రతి మహిళ 18-59 వయసు వారికి నెలకు1500 వం దలరూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పారు కానీ ఇప్పటివరకు ఆ చరణ నోచుకోలేదు. ఉచిత గ్యా స్ సిలిండర్ హామీ ఒకటి నిరా వేర్చారు అన్నారు. ఎన్నిక ల్లో సూపర్ సిక్స్ తో పాటు143వా గ్దానాలు చేశారని, అయితే వా టిలో ఏ వొక్కటైనా నెరవేర్చా రా?అని ఆమె ప్రశ్నించారు.ఎ న్నికల ముందు హామీలు ఇచ్చే సమయంలో ఆచరణకు సాధ్య మా?అసాధ్యమా?అని ఆలోచన చేయాలి. ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి పీఠంలో కూర్చు ని ఇప్పుడు హామీలు చూస్తుం టే భయమేస్తుంది అని చెప్పడం సిగ్గుచేటన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయా ణము ఎప్పుడు అమలు చేస్తా రో కూడా తెలియడం లేదు.కూ టమినేతల మాటలు నమ్మి మ హిళలు ఓట్లు వేశారు.ఇప్పుడు హామీఅమలు చేయ కుండా జాప్యం చేస్తున్నారు.నమ్మి ఓట్లు వేసిన వారిని మోసం చేయడం నమ్మకద్రోహమే అన్నారు. మ హిళలకు ఇచ్చిన హామీలన్నీ వేంటనే అమలు చేయాలన్నారు.సామాజిక భద్రత పింఛన్లపై స ర్వేలు నిర్వహించి1.80 లక్షల పింఛన్లు తొలగించి రూ.1000 పెంచడం ఏంటని నిలదీశారు. మరో ఏడు నుండి 8 లక్షల పిం ఛన్లు తొలగించేందుకు ఓటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంద దన్నారు..కేంద్రంలో బిజె పి ప్రభుత్వం ప్రజల సంక్షేమా న్ని విస్మరించిందని విజయ జ్యోతి విమర్శించారు. ఎన్నిక ల ముందు ఇచ్చిన హామీల అమలు కోసం రానున్న రోజు ల్లో పోరాటాలకు శ్రీకారం సుడ తామని తెలిపారు.సెయిల్ ఆ ధ్వర్యంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏ ర్పాటు చేస్తామని విభజన హా మీలో పేర్కొని ఇప్పుడు విస్మరి ంచడంసరికాదన్నారు. కూటమినేతలకు వచ్చిన సూచనలు,వి నతులు, యువగళంలో వచ్చిన రిప్రజెంటేషన్,జనవాణి రూపం లో జనసేనకు వచ్చిన వినతు లు,ఆన్లైన్లో వచ్చిన సూచన లు అన్ని క్రోడీకరించి ప్రజా మే నిఫెస్టో తయారుచేచాము అని చెప్పుకుంటున్న కూటమి నేత తలు సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని లేనియెడల ప్రజా ఆందోళన తప్పదని కాంగ్రెస్ పార్టీ కూట మినేతలను డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలోనగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్, కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జక రయ్య ,జమ్మలమడుగు అసెం బ్లీ కోఆర్డినేటర్ శివ మోహన్ రె డ్డి,కమలాపురం అసెంబ్లీ కోఆర్డి నేటర్ అశోక్ రెడ్డి, పులివెందు ల అసెంబ్లీ కోఆర్డినేటర్ ధ్రువ కుమార్ రెడ్డి,పిసిసి ప్రధాన కా ర్యదర్శి అలీ ఖాన్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి సుమంత్ కుమార్,కదిరి ప్రసా ద్ గౌడ్,కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, మహబూబ్ బాషా, చిన్న కుల్లా యప్ప తదితరులు పాల్గొన్నా పాల్గొనారు.

# జర్నలిస్టుల అభివృద్ధికి కృషి బద్వేల్ తెలుగుదేశం యువ నాయకుడు రితీష్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ళ :



బద్వేలు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధి కి నావంతుగా కృషి చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టిబద్వేలునియోజ కవర్గ సమన్వయ కర్త రితీష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బద్వేలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలు ఎరసాల కృష్ణారెడ్డి, బి.కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, రామమోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో పోరుమామిళ్ల, కాశినాయన, కలస పాడు, బి.కోడూరు మండలాలకు చెందిన దాదాపు 30 మంది పాత్రికే యులు రితీష్ రెడ్డి ని కలిశారు. ఈసందర్భంగా వారు పది సంవత్స రాలుగా ఇంటి స్థలాల కోసం ధర కాస్తులు చేసుకుంటున్నామని, ఏఒక్కరు మాకు స్థలాలు ఇవ్వలేద ని తమరు మా విన్నపాన్ని మన్నిం చి ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతి పత్రం అందించారు. అందుకు రితీష్ రెడ్డి సానుకూలంగా స్పందించిజర్నలి స్టుల నిత్యం ప్రజా సమస్యలపై జీత భత్యాలు లేక పోరాటం చేస్తూ అగమ్యగోచరంగా జీవనం సాగిస్తు న్న విషయాన్ని నా పాదయాత్రలో గుర్తించామన్నారు.అప్పుడే చెప్పా ను తెలుగుదేశం పార్టీ అధికారంలో కి వస్తే వారి సంక్షేమ అభివృద్ధి కి కృషి చేస్తామని చెప్పానని,ఇచ్చిన మాటకు కట్టుబడి మీకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి,ఇల్లు మంజూరు చేయిస్తామ న్నారు.నాలుగు మండలాల పాత్రికేయులు ఒకే కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండాలని వారి శ్రమకు తగిన ఫలి తం త్వరలోనే నా వంతు కృషిచేసి వారికి తగు న్యాయం చేకూరుస్తా నని హామీ ఇవ్వడం జరిగింది. అందరివినతిపత్రాలు తీసుకుని ఆర్డీఓ, తహశీల్దార్ల కు పంపి వారి ద్వారా పంపిణీ కి కృషి చేస్తామన్నా రు.ఇంటిస్థలాలు ఇచ్చి కాలనీ నిర్మిస్తే ఆకాలనీకి శ్రీ బిజీవేముల వీరారెడ్డి జర్నలిస్టు కాలనీగా ఏర్పా టు చేస్తామని పాత్రికేయులు చెప్పగా త్వరలో మీ కళలను సాకసరం చేసి చూపుతానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలోపోరుమా మిళ్ల, కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల్లో ని ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారి మఠం మండలం ఎర్రంపల్లె గ్రామం నందు గ్రామస్థుల ఆహ్వానం మేరకు సీతా, లక్ష్మణ, హనుమత్సమేత, రామచంద్రస్వామి మరియు సీతాలమ్మ బొడ్డురాయి దేవతల ధ్వజ శిఖర కలిశ కుంభాభిషేకం నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.. వీరి వెంట టి డి పి మండల అధ్యక్షులు చెన్నూపల్లె సుబ్బారెడ్డి, నాయకులు యస్ అర్ శ్రీనివాసులు రెడ్డీ, పోలి రెడ్డి,మరియు టీడీపీ నాయకులు. గ్రామస్తులు పాల్గొని ఎమ్మెల్యేని సన్మానించటం జరిగింది.



# 23న న్యూరో వైద్య శిబిరం

## - అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్

ప్రజాభూమి, వేంపల్లె

ఈనెల 23న ఉచిత న్యూరో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ అన్నారు. అవోపా, నవీన్ న్యూరో కేర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక శ్రీవాసవి కళ్యాణ మండపంలో ఈనెల 23 ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. వివిధ నరాల సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్వీ నవీన్ ప్రసాద్ ఉచితంగా వైద్య సేవలు అందిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వివిధ పరిక్షలతో పాటు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలకు అవోపా కార్యవర్గాన్ని సంప్రదించాలని కోరారు.

# చిరుత పులుల కోసం ట్రాక్ కెమెరాలు

## అరెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాలకృష్ణ

ప్రజాభూమి, పులివెందుల



సింహాద్రిపురం, లింగాల, పులివెందుల మండలాల్లో రెండు చిరుత పులులు,పిల్లలు సంచరిస్తున్నాయని రైతులు తరచూ చెప్తున్న విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో కరెంటుకు తగులుకొని ఒక చిరుత పులి చనిపోయిన విషయం విధితమే, ఇప్పుడు మళ్లీ కొంతమంది రైతులు చిరుత పులిని చూశామని తెలపడంతో పై అధికారుల ఆదేశం మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాలకృష్ణ సిబ్బంది తో కలిసి పొలాల్లో ట్రాక్ కెమెరాలు బిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల, కామసముద్రం గ్రామాల్లో రెండు ట్రాక్ కెమెరాలను ఏర్పాటు చేశామని పులులు ఎక్కడైనా సంచరించి తే ఆ కెమెరాలో రికార్డు అవుతాయని ఆయన తెలిపారు. పులులు ఒకవేళ ఉంటే అందులో రికార్డు అవుతాయన్నారు. అయినా కూడా రైతులు జాగ్రత్తగా ఉండాలని పొలాలలోకి వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్లొద్దన్నారు. పొలాలకు వెళ్లేటప్పుడు కట్టెను చేతులు పట్టుకొని వెళ్లాలన్నారు. ట్రాక్ కెమెరాలో రికార్డ్ అయిన చిత్రాలను ఉన్నతాధికా రులు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు.

# బిసి లోన్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లేదు

## - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



బిసి లోన్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లేదని మాజీ ఎమ్మెల్యే, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక దొరసానిపల్లె లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద బిసి వర్గాల వారికి 2 లక్షల రూపాయల లోన్ 1 లక్ష సబ్సిడీ తో అందిస్తున్నామని చెబుతున్న కూటమి ప్రభుత్వం ప్రొద్దుటూరు లో బిసి లకు మంజూరైంది 300 యూనిట్లే అందుబాటులో వున్నాయని గుర్తుంచుకోవాలన్నారు. అర్హతనే ప్రాతిపదికన తీసుకుని లోన్లు ఇస్తామని చెబుతున్నారని కానీ నేడు జరగబోయే ఇంటర్వ్యూలలో 3000 మంది దరఖాస్తుదారులు హాజరయ్యే ఇంటర్వ్యూలో టిడిపి స్థానిక నాయకులను కలిసి వారి ద్వారా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ప్రతిపాదించిన 300 మందికి మాత్రమే లోన్లు మంజూరు అవుతున్నాయని, ఈ తరుణంలో మిగిలిన 2700 మంది నిరాశతో సమయం, ధనం వృద్ధా చేసుకుని వెనుదిరగక తప్పదన్నారు. ప్రొద్దుటూరు లో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి చెప్పిన వారికి మాత్రమే బిసి లోన్లు మంజూరు కానున్నాయని స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో పద్మశాలీయులకు 40 యూనిట్లు, యాదవులకు 20 యూనిట్లు, బ్రాహ్మణులకు 1, ఆర్యవైశ్యులకు 2 యూనిట్లు మాత్రమే అందు బాటులో వున్నాయని వివరించారు. కానీ గత ప్రభుత్వంలో తాము అందించిన సంక్షేమ పథకాలు పారదర్శకంగా నేరుగా ప్రజలకే అందించామని గుర్తు చేశారు. ఇప్పటిలా అప్పుడు స్థానిక నాయకుల, ఎమ్మెల్యేల మధ్యవర్తిత్వం లేదన్నారు. రాష్ట్రంలో పేదరికం తాండవిస్తున్న ఈ తరుణంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే కూటమి కి 11 సీట్లు కూడా రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, వైసీపీ పట్టణాధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, గరిశపాటి లక్ష్మీదేవి, పాతకోట మునివంశీధర్ రెడ్డి, నియోజకవర్గ బిసి విభాగం అధ్యక్షుడు భీమునిపల్లె నాగరాజు, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## లేపాక్షి బ్రహ్మోత్సవాలకు రండి

### - జిల్లా కలెక్టర్ చేతన్ ను ఆహ్వానించిన ఛైర్మన్ రమానందన్

ప్రజా భూమి, లేపాక్షి



శిల్ప, చిత్ర కళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో ఈనెల 25 నుండి నిర్వహించనున్న వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని జిల్లా కలెక్టర్ చేతన్ ను ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ రమానందన్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, లేపాక్షి బ్రహ్మోత్సవాలను గతంలో కంటే ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తొలి రోజు నుండి బ్రహ్మోత్సవాల్లో వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు కలెక్టర్కు తెలిపారు. జాగారం రోజున లేపాక్షిలో విశేష కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. బ్రహ్మరథోత్సవం ,చండీయాగం, శివపార్వతుల కల్యాణోత్సవం, పూల పల్లకి ఉత్సవాలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. తప్పక ఉత్సవాలకు హాజరుకావాలని ఛైర్మన్ రమానందన్ జిల్లా కలెక్టర్ చేతన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఆలయం కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఆరు రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం

ప్రజా భూమి ,లేపాక్షి:



మండల కేంద్రమైన లేపాక్షి లోని ఉర్దూ ఉన్నత పాఠశాల సమావేశ భవనంలో అంగన్వాడి కార్యకర్తలకు నిపుణ భారత్ మిషన్ లో భాగంగా సాల్ట్, ప్రథమ వారి ఆధ్వర్యంలో ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఎంపీడీవో నరసింహమూర్తి, మండల విద్యాధికారులు నాగరాజు, కుల్లాయప్పలు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణలో భాగంగా చిన్నారులకు ఆటల ద్వారా అభ్యసన కృత్యాలపై అంగన్వాడీలకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రారంభించబోయే పూర్వ ప్రాథమిక పాఠశాల ఆవశ్యకతను వివరించారు. ఈ కేంద్రాల్లో పిల్లల భాషాభివృద్ధి, గణితాభివృద్ధికి చేయాల్సిన శిక్షణను అంగన్వాడీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల ప్రధానో పాధ్యా యులు ఇర్షాద్, అంగన్వాడి సూపర్వైజర్లు శ్రీలక్ష్మి ,మంజుల, జిల్లా రిసోర్స్ పర్సన్లు సురేష్ బాబు, లక్ష్మీ నారాయణ, ఫణిభూషణరావు, ప్రభాకర్ లతోపాటు మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేతల సమస్యలను పరిష్కరించండి

### -విన్నవించిన చేనేత ఐక్యవేదిక ప్రతినిధులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం చేనేత ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్మన్ డి ఈ రమేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేనేత ఐక్యవేదిక సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, సరైన గిట్టుబాటు ధరలు లేక చేనేత కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా చేనేత కార్మికుల కోసం సిల్క్ సబ్సిడీ రూ. 24 వేల పథకాన్ని రద్దు చేయడం జరిగిందని, ఆపథకాన్ని తిరిగి పునరుద్ధరించాలన్నారు. దీనికి తోడు 200 యూనిట్ల వరకు అందించే ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఇందుకు వారు స్పందిస్తూ ఆయా పథకాల విషయం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లి చేనేత కార్మికులను అన్ని విధాలా ఆదుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## వెంకటేశ్వర కళాశాల యందు సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పిస్తున్న జిల్లా అధ్యక్షుడు వన్నూరప్ప




ప్రజా భూమి బ్యూరో, అనంతపురం

మంగళవారం అనంతపురం నగరంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ, పీజీ కళాశాల యందు ప్రిన్సిపల్ ప్రసాద్ ఆధ్వర్యంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం గురించి సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్న జిల్లా అధ్యక్షుడు వన్నూరప్ప వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమామ్ మరియు ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏ రామలింగమయ్య విద్యార్థులందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడం జరిగింది. సమాచార హక్కు చట్టం ఆవిర్భావం గురించి సమాచార హక్కు చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి ఏమేమి సమాచారం అడగవచ్చు, ఎవరిని అడగవచ్చు, సమాచార హక్కు అనగానేమి మొదలగు విషయాలే కాకుండా ప్రతి కార్యాలయంలో కూడా సమాచారం ఇచ్చే ఆఫీసర్ల పేర్లు ఫోన్ నెంబర్లు ఉన్నటువంటి బోర్డులు పెట్టాలని, దరఖాస్తులు ఏ విధంగా సమర్పించాలని, దరఖాస్తులకు ఫీజులు ఎంత చెల్లించాలని మొదలగు విషయాలన్నీ వివరించడమైనది. అంతేకాకుండా మనము అడగకుండానే ఇచ్చే సమాచారాన్ని కూడా వివరించడం జరిగింది. తరవాత విద్యార్థిని విద్యార్థులందరూ అడిగిన సందేహాలకు సమాధానాలు ఇవ్వడమే కాకుండా వారందరికీ ఉచితంగా సమాచార హక్కు గల పుస్తకములు, కరపత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థినీలు విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి 14 లక్షలు విలువైన హారం బహూకరణ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

స్థానిక పాత మార్కెట్ లోని ఆంజనేయ స్వామికి మంగళవారం 14 లక్షలు విలువైన 153 గ్రాముల బంగారు రాం పరివార్ హారాన్ని సాయి ప్రసాద్ అనే భక్తుడు ఆలయంలో ఆలయ ఈవో రమణారెడ్డి ఆలయ ఛైర్మన్ సత్యనారాయణలకు అందజేశారు. వెదుర్ల బజారుకు చెందిన సాయి ప్రసాద్ తన సతీమణి అమ్మని జ్ఞాపకార్థం ఈ హారం అందజేశారు. హారానికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రసాద్ కుమారుడు కిరణ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. స్వామి వారికి హారాన్ని బహుకరించిన సాయి ప్రసాద్ కు ఈవో ఛైర్మన ధన్యవాదాలు తెలిపారు.

## ఆడపిల్లల రక్షణకు ప్రభుత్వం పెద్దపీట:చదువుతోనే మహిళలకు తగిన గౌవరం

### మహిళలకు ఏ ఇబ్బందులు వచ్చినా మీకు అండగా ఉంటా..

### మహిళలకు భద్రత ,భరోసా పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,పుట్టపర్తి:



ఆడపిల్లల రక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం పెడపల్లి ప్రభుత్వ హైస్కూల్లో పుట్టపర్తి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రత్నా గారి అధ్యక్షతన మహిళలకు భద్రత ,భరోసా పై మంగళవారం ప్రభుత్వ బాలికలు, మహిళలకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ఈ అవగాహన సదస్సు కు జిల్లా ఎస్పీ రత్నా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డిఎం హెచ్ఓ ఫిరోజ్ బేగం, ఐసిడిఎస్ పిడి వరలక్ష్మి ,సర్పంచ్ మంగ్లి బాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,ప్రజల భద్రతకు సత్య సాయి జిల్లా పోలీసులు చేపట్టిన మంచి కార్యక్రమాలు ఎంతో అభినందినీయమని కొనియా డారు. మహిళల భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఆడబిడ్డల కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకు గా అండగా ఉంటారని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు మగ,అడ పిల్లలు అనే భావన కలగకుండా ఇద్దరు సమానమే అనే విధంగా పెంచాలని కోరారు. ఆడపిల్లలను బాగా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు భవిష్యత్ లో చదివే తగిన ఆస్తి అని అన్నారు. జిల్లా ఎస్పీ వి రత్న మాట్లాడుతూ, మహిళల భద్రత కోసం పోలీస్ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. యవ్వనం దశలో ఉన్న విద్యార్థులు గంజాయి , మత్తు కు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి అధిరోహించాలని కోరారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తయారు కావాలని పిలుపు నిచ్చారు. యువతీ యువకులు సెల్ ఫోన్ ప్రపంచంలో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ,ఆస్తి లో సమాన హక్కు కల్పించిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావుకి మహిళలంతా రుణపడి ఉండాలని సూచించారు. నేటి సమాజంలో యువతీ యువకులు మంచి మార్గంలో పయనించి తమ జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. నేటి యుగంలో సెల్ వాడకం వల్ల ఎక్కువ యువతీ యువకులు జీవితాలు నాశనం అవుతు న్నాయని అన్నారు. వీటి వల్ల మనిషి జీవిత మనుగడకు ప్రమాదం వాటిల్లుతోందని తెలిపారు. సైబర్ నేరాలకు గంజాయి మత్తు మద్యం వంటి వాటికి యువత దూరంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ నేటి యువతీ యువకులు మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. చెడుకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తుకు చిన్న నాటి నుంచే అలవాటు చేసుకోవాలని కోరారు. చదువుకొనే విద్యార్థులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. పిల్లల కోసం తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని తమ బిడ్డల భవిష్యత్తు బాగుండాలని లక్ష్యంతో ఎన్నో ప్రయోసాలకు గురై చదివిస్తే వారి కన్న కలలను నిష్ప్రయోజనం కాకుండా నిజం చేయాలని కోరారు. అనంతరం అక్కడ అలరించిన కలజాతర ,విద్యార్థుల కళా ప్రదర్శన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. జిల్లా ఎస్పీ ఎమ్మెల్యే మాజీ మంత్రిని గ్రామస్తులు సన్మానించి సత్కరించారు. అవగాహన సదస్సులో నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు మెమెంటో లు బహుకరించి సన్మానించారు. అనంతరం మహిళలు విద్యార్థుల తో కలసి జిల్లా ఎస్పీ,ఎమ్మెల్యే ,మాజీ మంత్రి,అధికారులు ,మహిళలు సహపంక్తి భోజనం చేశారు.

## బ్యాంకర్లు త్రైమాసిక లక్ష్యాలను పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

### - రైతులకు విరివిగా పంట రుణాలు అందించండి :

### - అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు ప్రతి మూడు నెలలకు కేటాయించిన రుణ మంజూరు లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ లో ఉన్న డి.పి.ఆర్.సి. భవనంలో మంగళవారం "జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ" సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంత పురం ఎంపీతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు ప్రతి మూడు నెలలకు కేటాయించిన రుణ మంజూరు లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలన్నారు. లక్ష్య సాధనలో బ్యాంకర్లు నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రస్తుతం సాధించిన లక్ష్యాలతో పాటు రానున్న మూడు నెలల్లో సాధించాల్సిన లక్ష్యాలకు సంబంధించి కూడా వివరాలను నివేదికలో పొందు పరచాలని ఎల్ డిఎం కు కలెక్టర్ సూచించారు. జిల్లాలో 34 బ్యాంకులకు సంబంధించి 290 బ్రాంచీలు కలిగి ఉన్నాయన్నారు. 51 గ్రామాల్లో ఆర్ ఓ ప్లాంట్ల కోసం బ్యాంకులకు ప్రత్యేకంగా లేఖలు రాసి అవి ఏర్పాటయ్యేలా చూడాలని ఎల్డిఎం నుఆదేశించారు. ఆర్థిక అక్షరాస్యత, స్వయం ఉపాధి శిక్షణలో పాల్గొంటున్న వారికి శిక్షణ పూర్తయ్యాక సర్టిఫికెట్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలను సాధించకపోతే సంబంధిత శాఖల ఉన్నతాధి కారులకు లేఖల ద్వారా బ్యాంకర్ల పనితీరు బాగోలేదని తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ బ్యాంకర్లకు హెచ్చరించారు.

**రైతులకు విరివిగా పంట రుణాలు అందించండి**
**– అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**

జిల్లాలోని రైతుల శ్రేయస్సు కోసం బ్యాంకుల పని చేయాలని, వారికి విరివిగా పంట రుణాలను అందించి తోడ్పాటు ఇవ్వాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సూచించారు. సామాజిక బాధ్యత క్రింద జిల్లాలోని 51 గ్రామాల్లో ఒక మినరల్ ప్లాంట్ చొప్పున ఏర్పాటు చేయాలని జిల్లాలోని బ్యాంకర్లను కోరామని, ఇందుకు ప్రతి బ్యాంకర్ ముందుకు వచ్చి ఆర్ ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సెంట్రల్ యూనివర్సిటీ విద్యా ర్థుల కోసం ఒక మినీ బస్సును కూడా అందించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం. నర్సింగ్ రావు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, జిల్లా పరిశ్రమల శాఖ జెడిఎం శ్రీధర్, ఫిషరీష్ డిడి శ్రీనివాసనాయక్, మెప్మా పిడి విశ్వజ్యోతి, చేనేత,జౌళిశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి, వివిధ బ్యాంక్ సీఈఓలు, మేనేజర్లు, బ్యాంకర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

### -కారాగారంలో కులవివక్ష ప్రదర్శిస్తే కఠిన చర్యలు

### -జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి శివ ప్రసాద్ యాదవ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కారాగారంలో ఉండే ఖైదీల ఆరోగ్యంపై జైలు అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ సూచించారు. కారాగారంలో ఖైదీలు అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్యాధికారులతో చికిత్సలు చేయించాలన్నారు. మంగళవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉపకారాగారంలో ఉన్న ఖైదీలు, ఏ ఏ నేరాలు చేసి జైలుకు వచ్చారు, న్యాయవాదులు ఉన్నారా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని ఖైదీలకు ప్రభుత్వపరంగా ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాంటి ఖైదీలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, వాటిని పరిశీలించి అర్హత ఉంటే తప్పనిసరిగా ఉచిత న్యాయ సహాయం కోసం సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఉప కారాగారంలో ఎవరైనా కులవివక్ష ప్రదర్శిస్తున్నారా అన్న విషయాలను నేరుగా ఖైదీలతోనే అడిగి తెలుసుకున్నారు. జైలు అధికారులు కుల వివక్ష ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఉపకారాగారంలో ఉన్న వారందరూ సమానమేనని, ఎవరి పట్ల కుల వివక్ష చూపించవద్దని ఆదేశించారు. కాగా 18 సంవత్సరాల లోపు ఉన్న, 80 ఏళ్ళు దాటిన ఖైదీలు ఎవరైనా ఉన్నారా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఖైదీలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం జైలు గదులు, వంటగది, శుద్ధ జల ప్లాంటు, న్యాయ సహాయ కేంద్రం తదితర వాటిని శివప్రసాద్ యాదవ్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఖైదీలకు నాణ్యమైన శుచి, శుభ్రమైన ఆహారాన్ని అందించాలన్నారు. అలాగే ఖైదీలకు ఆహార పదార్థాలను సిద్ధం చేసేందుకు సరఫరా అవుతున్న నిత్యావసరాలు, కూరగాయలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నవేరా, పారా లీగల్ వాలంటీర్ సురేష్, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

## రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ను రైతులు చేసుకోవాలి

### మండలంలో రాగి పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి.

### మండల టిడిపి కన్వీనర్ జయప్ప.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల కేంద్రమైన లేపాక్షి లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి శ్రీ లత అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ జయప్ప, నాయకులు ఆనంద్ కుమార్ ,సూర్య ప్రకాష్, మండల వ్యవసాయ అధికారి శ్రీ లత మాట్లాడుతూ, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదును ప్రతి ఒక్కరు రైతు భరోసా కేంద్ర అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. విశిష్ట గుర్తింపు సంఖ్య ఉంటేనే ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతులకు రావడం జరుగుతుందన్నారు. దీనికోసం రైతులు ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోను నెంబరు, రైతు వివరాలతో రైతు భరోసా కేంద్రానికి వెళ్లాలని సూచించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రాగులకు 4290 రూపాయలు మద్దతు ధర క్వింటాలుకు ప్రకటించడం జరిగింది అన్నారు. మండలంలో నీటి సదుపాయం ఉన్న ప్రతి రైతు రాగి పంటను సాగు చేసే విధంగా రైతు భరోసా కేంద్రం సిబ్బంది చైతన్య పరచాలన్నారు. అదేవిధంగా పట్టు పరిశ్రమ శాఖ అధికారి చంద్రమోహన్ మాట్లాడుతూ, పట్టు పరిశ్రమ శాఖలో అమలవుతున్న పథకాలను రైతులకు వివరించారు. ఉద్యానవన శాఖ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, పండ్ల మొక్కలు వేసిన రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ల ఉపయోగాలను, సబ్సిడీని వివరించారు. కార్యక్రమంలో నాయకులు సిటీ ఆంజనేయులు, రైతులు, ఆర్ ఎస్ కె సిబ్బంది పాల్గొన్నారు.

## 11 ఎకరాల సపోటా తోట అగ్నికి ఆహుతి

### లక్షలాది రూపాయలు నష్టం

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని కంచి సముద్రం రహదారిలో వి జెడ్ పి ఉన్నత పాఠశాల వెనక భాగాన ఉన్న పళ్ళతోటకు నిప్పు అంటుకుంది. ఈ సంఘటనలో దాదాపు 11 ఎకరాల పొలంలోని సపోటా చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. బెంగళూరుకు చెందిన అడ్వకేట్ శివమూర్తి 75 ఎకరాల పొలంలో వివిధ రకాల పళ్ళ మొక్కలను సాగు చేశారు. మంగళవారం మధ్యాహ్నం తోటలో నిప్పు పడడంతో గడ్డి అంటుకుని 11 ఎకరాల్లోని సపోటా చెట్ల తో పాటు కొన్ని నిమ్మ చెట్లు కూడా కాలిపోయినట్లు కాపలాదారులు పేర్కొంటున్నారు. నిప్పును ఆర్పేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకుండా పోయిందని, లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లినట్లు వారు పేర్కొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677